

ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే పల్లెబాట : ఎమ్మెల్యే

మహమ్మదాబాద్: ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు పల్లెబాట ప్రారంభించామని పరిగిఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి అన్నారు.శనివారం మండలపరిధిలోని వెంకట్ రెడ్డి పల్లి, కొలిమికుచ్చతండా, ధర్మాపూర్, సంగయ్యపల్లిల్లో మూడవరోజు పల్లెబాట నిర్వహించారు. అనంతరం గ్రామాల్లో బీఆర్ఎస్ జెండానుఎగరవేశారు.తాండలను గ్రామపంచాయతీగా మార్చడం వల్ల అభివృద్ధి సాధ్యమైందన్నారు.తెలంగాణ ప్రభుత్వం వచ్చాక గ్రామాల్లో రూపురేఖలు మారాయన్నారు .గ్రామాల్లోడంపింగ్ యార్డు,క్రీడా ప్రాంగణం,శ్మశాన వాటికలు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలోజడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు బిక్షపతి,సర్పంచులు శమంతకమణి బాలవర్ధన్ రెడ్డి, వెంకటయ్య,బాలాజీ,చందర్,నాయకులు అశోక్ రెడ్డి,రాజేశ్వర్,రాములు, రాంరెడ్డి, సత్తయ్య, సాయి,సాబెర్,బంటు హనుమంతు, బోయిని శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
ఆదివారం 21 మే 2023

ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ– జడ్చర్ల




సినీ హీరో జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలను శనివారం ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. జడ్చర్ల మండల అధ్యక్షుడు శ్రీను ఆధ్వర్యంలో స్థానిక వెంకటరమణ థియేటర్ సమీపంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం జూనియర్ ఎన్టీఆర్ నటించిన దేవర పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు తులసి,శ్రీను, నవీన్ , శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

అక్రమ లేఅవుట్ల రిజిస్ట్రేషన్‌కు యత్నం

- ఒక్కో ప్లాటుకు 30వేల లాంఛమా?
- అక్రమాలకు నిలయంగా జడ్చర్ల సబ్ రిజిస్టర్ కార్యాలయం..!







నవ తెలంగాణ– జడ్చర్ల

ప్రభుత్వ అనుమతులు లేని వెంచర్లలో రిజిస్ట్రేషన్లు చేయొద్దని ప్రభుత్వం న్యాయస్థానాలు ఉత్తర్వులు వెలువరించినప్పటికీ చట్టంలోని లొసుగులతో కొందరు అధికారులు అక్రమార్కులకు అండగా నిలుస్తూ మామూళ్ల మత్తులో ఊగిపోతున్నారు.. ఇందుకు నిదర్శనమే శనివారం జడ్చర్ల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఒక అక్రమ లే అవుట్ కు సంబంధించి ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసేందుకు ప్రయత్నించారు... వివరాల్లోకి వెళ్తే మహ బూబ్ నగర్ పట్టణానికి చెందిన ప్రతాప్ అనే వ్యక్తి గతంలో జడ్చర్ల మండలం మాచారం గ్రామ సమీపంలో శేషాద్రి నగర్ వెంకటాద్రి నగర్ తదితర పేర్లతో వెంచర్ చేసినట్లు సమాచారం. అప్పట్లో నిబంధనలకు విరుద్ధంగా కేవలం గ్రామపంచాయతీ పేరుతో కచ్చా లేఔట్ నిర్వహించగా అందులో గ్రామపంచాయతీ పేరుపై వదిలిన పది శాతం స్థలాన్ని అప్పట్లో గ్రామపంచాయతీ రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో అది ఆయన పేరు మీదే చూపిస్తున్నడంతో పాటు ధరణిలో మార్పులు వచ్చిన తర్వాత లేఅవుట్లుగా గుర్తించకపోవడంతో భూములు తిరిగి వారి పేరు మీద చూపిస్తున్నాయని తెలిసింది. ఇది అధునిక భావించిన సదరు వ్యాపారి గతంలో ప్రభుత్వానికి వదిలిన స్థలాన్ని అలాగే పేదలకు అమ్మిన స్థలాన్ని ఇప్పుడు నిబంధనలకు విరుద్ధంగా తన కొడుకు పేరు మీద సెటిల్మెంట్ చేసేందుకు జీపీఏ పత్రాలు సిద్ధం చేసుకున్నాడు. ఇందుకు సంబంధించి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఒక్కొక్క ప్లాటుకు 30 వేల రూపాయల చొప్పున చెల్లించేందుకు ఒప్పందం కుదుర్చు కున్నట్లు పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. డీల్ఓకే అయిన తర్వాత శనివారం జడ్చర్ల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో దాదాపు 15 డాక్యుమెంట్లను చలనాలు కట్టి రిజిస్ట్రేషన్ చేసేందుకు సిద్ధం కాగా అధికారులు కూడా వాటిని పరిశీలించి కొన్ని డాక్యుమెంట్లను ఆన్లైన్లో స్కానింగ్ చేశారు. కార్యాలయంలో జరుగుతున్న అక్రమ రిజిస్ట్రేషన్ లో బాగోతం బయటికి పొక్కడంతో విలేకరులు స్థానికులు అక్కడికి చేరుకోవడంతో అధికారులు మాట మార్చి రిజిస్ట్రేషన్ చేయడం లేదని చెప్పడం అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. గతంలో కూడా ప్రతాప్ అనే వ్యక్తి వెంచర్ చేసిన భూమిని ధరణిలో రావడంతో ఇతరుల కమ్మిన ఆరోపణలు ఉన్నాయి. తిరిగి ఇప్పుడు మరికొన్ని ప్లాట్లను జీపీఏ చేయడం అందుకు అధికారులు సహకరించడం చూస్తుంటే కోట్ల రూపాయలు లంచాల రూపంలో చేతులు మారుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. జడ్చర్ల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో గత మూడు నాలుగు నెలల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను ఉన్నతాధికారులు పరిశీలిస్తే వందలకు పైగా అక్రమ లెవెల్ రిజిస్ట్రేషన్ జరిగినట్లు ఆధారాలు దొరుకుతాయని కొందరు రియల్ వ్యాపారులు పేర్కొంటున్నారు.



రిజిస్ట్రేషన్ చేయలేదు

శనివారం ఉదయం ఒక వ్యక్తి 15 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ కోసం తీసుకురావడంతో చెక్‌లిస్టు పరిశీలించగా అవి సరిగానే ఉండడంతో రిజిస్ట్రేషన్ చేసేందుకు పంపించాం. కానీ ఆన్‌లైన్ అది అక్రమ లేఔట్ గా తెలియడంతో రిజిస్ట్రేషన్‌లో ఆపేశాం. మాచారం శివారులోని సర్వేనెంబర్ 91,92లలో రిజిస్ట్రేషన్‌లను చేయము.

ఆనంద్, సబ్ రిజిస్టర్

గిరిధర్ రావుకు కృతజ్ఞతలు



నవతెలంగాణ – బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో గ్రామ ఉపసర్పంచ్, గిరిధర్ రావు తాను పుట్టినరోజు సందర్భంగా శనివారం గ్రామంలోని కమాన్ దగ్గర తన సొంత డబ్బులతో బోరు వెయించారు. అక్కడ ఉన్నా కాలనీ వాసులు గిరిధర్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. పుట్టినరోజు అంటే ఆడంబ రంగా కాకుండా ఒక మంచి నిర్ణయం తీసుకోవడం జరిగింది.రోడ్ పైన టెంట్ వేసి బ్యానర్లు వేస్తే ప్రయోజనం లేదన్నారు.ప్రజల కష్టాలు తెలుసుకొని వారి సమస్యలు తీర్చితే మన పుట్టినరోజు కు ఒక గుర్తింపు మరియు వారి ఆశీర్వదం మనకు అందుతున్నాయన్నారు. బాలానగర్ కు మిషన్ భగీరథ నీళ్లు అనుకున్నారని రాకపోవడంతో కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. నవాబ్ ఖాన్ జబర్ శరీఫ్ చంద్రమౌళి ముకుందాం శ్రీను, అడిగిన వెంటనే శనివారం మధ్యాహ్నం బోర్ వేయిస్తానని మాట ఇచ్చారు. దినికి ఉప సర్పంచ్ గిరిధర్ రావు కు కృతజ్ఞతలు అని కాలనీ వాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంకటాచా, .బాలానగర్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రావు, సాటి శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్ ఆచారి డైరెక్టర్ చిల్కమరి నర్సిములు ,మరియు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపు లేని వాహనాలు బహిరంగ వేలం

నవ తెలంగాణ– మహబూబ్ నగర్



జిల్లా పోలీసు శాఖ తనికిలలో పట్టుబడ్డ, దొరికిన వాహనాలను ఎవరు తీసుకొనిపోనందున బహిరంగ వేలం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ .ఎన్.నరసింహ తెలిపారు. ఇప్పటివరకు పోలీసు ఆధీనములో 86 వాహనాలు ఉన్నట్లు తెలిపారు. ఈ వాహనాలకు సంబంధించిన వివరాలను ఫేస్బుక్ ,ట్విట్టర్, ఇతర సామాజిక మాధ్యమలో ఉంచినట్లు తెలిపారు. ఇందులో 01 – ఆరు చక్రల వాహనాలు, 01– నాలుగు చక్రాల వాహనాలు, 08– మూడు చక్రాల వాహనాలు, 76– ద్విచక్ర వాహనాలు ఉన్నట్లు వివరించారు. వీటిని జడ్చర్లలోని పోలీసు శిక్షణా కేంద్రములు ఉంచినట్లు తెలిపారు. ఈ వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేసన్ నెంబర్, ఇంజన్ నెంబర్, చాసిస్ నెంబర్ ఆధారంగా గుర్తించి బాధితులకు అప్పగించడం జరుగుతుంధన్నారు. సర్టిఫికట్లు తీసుకొని జిల్లా కేంద్రం లోని ఎస్పీ కార్యాలయము లో నేరుగా నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్ కుమార్, ఫోన్ 8712659329 సంప్రధించాలన్నారు. ఈ వాహనాలను ఎవరు స్వీకరించని పక్షం లో వాటికి ప్రచురణ జరిగిన 14 రోజుల తరువాత చట్టప్రకారం బహిరంగ వేలం చేయబడుతుందన్నారు.

ఐకేపీ- వీవోఏల సమస్యలు పరిష్కరించాలి

నవ తెలంగాణ – మహబూబ్ నగర్

ఐకుపీ వీవోఏ ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లబెల్లి కురుమూర్తి కోరారు. శనివారం తెలంగాణ ఐకెపి వీవోఏలా ఉద్యోగుల సంఘం సీఐటీయూ ఆధ్వర్యంలో టీటీడీ కళ్యాణ మండపం నుంచి రాజేంద్రనగర్ న్యూటన్ వరకు నిరసనగా బతకమ్మలను ఎత్తుకొని ఊరేగింపు చేశారు .న్యూటన్ లో జరిగిన సభనుదేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ ఐకెపి ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని లేనియెడల 22న కలెక్టరేట్ ముట్టడి, 29న చలో సెర్ప్ కమిషనర్ కార్యాలయం హైదరాబాదు ముట్టడిస్తున్నామని ఆయన హెచ్చరించారు. ఇందులో మొగులయ్య ,వెంకటేశు, వెంకటయ్య, ధర్మానాయక్, శ్రీనివాసులు, శ్రీలత ,జయమ్మ భార్గవి ,జ్యోతి ,శారద తదితరులు పాల్గొన్నారు. ఊరేగింపు అనంతరం టీటీడీ కల్యాణ మండపం రోడ్డు పైనే భోజనాలు చేసి నిరసన తెలిపారు .అనంతరం బొడ్డెమ్మలు బతుకమ్మలతో ఆటపాటలాడి నిరసన తెలిపారు.



బలిసినోళ్ల కోసమే 130 రోజులు నోట్ల మార్పిడి

- కాంగ్రెస్ పార్టీ స్పోక్ పర్సన్ హర్షవర్ధన్ రెడ్డి



నవ తెలంగాణ – మహబూబ్ నగర్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బలిసినల కోసమే మరోసారి రెండు వేల నోట్ల మార్పిడికి 130 రోజులు అవకాశం ఇచ్చిందని కాంగ్రెస్ పార్టీ స్పోక పర్సన్ హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం దివాలా కో ఆర్థిక విధానాలతో పేదోళ్ల ధనికుల మధ్య దూరం పెరిగిపోతుందని వారు ఉన్నారు. 2016 నవంబర్ 8న పెద్ద నోట్ల రద్దు చేసి పేద ప్రజల ఉసురు పోసుకున్నారని వారు అన్నారు. 45 రోజుల్లో నల్లధనాన్ని వెలికి తీసి పేదల అకౌంట్లో జమ చేస్తున్న మోడీ మాటలు ఎక్కడికి పోయాయని వారు ప్రశ్నించారు. ప్రభుత్వాలు లెక్కల ప్రకారం 352 వేల కోట్ల రూపాయలు నల్లధనం ఉందని వెల్లడించిన విషయం గుర్తు చేశారు. గడచిన ఆరు సంవత్సరాల కాలంలో ఇప్పటివరకు కేవలం 10200 కోట్లు మాత్రమే రిక్రోరీ అయినావని రిజర్వ్ బ్యాంక్ చెబుతుందన్నారు. మిగతా వేల కోట్ల రూపాయలు ఎవరి అకౌంట్ లలో ఉన్నాయని వారు ప్రశ్నించారు. మోడీ ఆర్థిక విధానాలతో ఈ దేశంలో ఆదోని, అంబానీలు మాత్రమే కోటీశ్వరులు అయ్యారని వారు అన్నారు. మరోసారి బలిసినోళ్ల డబ్బులను బ్యాంకులలో దాచుకోవడానికి 130 రోజుల కాలపరిమితిని విధించిందన వారు అన్నారు. అందే అనేకమంది ఆర్థికవేత్తలు నిపుణులు దేశ ఆర్థిక పరిస్థితి దివాలా తీస్తుందని హెచ్చరించిన బీజేపీ పభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రజలందరూ మేల్కొని బీజేపీ యొక్క ఆర్థిక విధానాలను ప్రశ్నించాలని వారు కోరారు. ఈ సమావేశంలో లక్ష్మణ యాదవ్, అనిత, బెనాహర్ తదితరులు పాల్గొన్నారు.

నెల రోజులపాటు మహాజన సంఘర్షణ యాత్ర

నవ తెలంగాణ – మహబూబ్ నగర్

కేంద్రంలోని మోడీ ప్రభుత్వ పాలనలో సాధించిన అనేక విజయాలను ప్రజల వద్దకు తీసుకెళ్ళేందుకు నెలరోజుల పాటు మహాజన సంఘర్షణ యాత్ర చేపడుతున్నట్లు కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మోడీపాలెంలో 9 ఎండల్లో సాధించిన అనేక విజయాలను ఈ నెల 30వ తేదీ నుండి జూన్ 30వ తేదీ వరకు మహాజన సంఘర్షణ యాత్ర చేపడుతున్నట్లు వారు తెలిపారు. మహబూబ్ నగర్ నుండి విశాఖపట్నం వరకు నడిచే ప్రత్యేక రైలు ఆయన జెడా ఊపి ప్రారంభించారు. ఈ విలేకరుల సమావేశంలో డీకే అరుణ, జితేందర్ రెడ్డి, చంద్రశేఖర్, వీర బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

కరాటే శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

నవ తెలంగాణ మహబూబ్ నగర్



వేసవి ఉచిత కరాటే శిక్షణా శిబిరాన్ని విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలని జీకే షోటోకాన్ కరాటే ఇండియా మహబూబ్ నగర్ పట్టణ ఉపాధ్యక్షులు మాస్టర్ నవీన్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రం శ్రీనివాస్ కాలనీ పార్క్ లో ఈనెల 1వ తేదీ నుంచి వేసవి ఉచిత కరాటే శిక్షణా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం 5 గంటల నుంచి 6.30 గంటల వరకు ఉచిత కరాటే శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిరంలో కరాటే మార్షల్ ఆర్ట్స్, వెపన్. జూడో, యోగా, కిక్ బాక్సింగ్ లో ప్రత్యేక శిక్షణ అందజేస్తున్నట్లు తెలిపారు. వేసవి ఉచిత కరాటే శిబిరంలో ప్రతిభ కనబరిచే వారికి బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించి బెల్టులు అందజేస్తామని తెలిపారు. శ్రీనివాసకాలనీ పార్క్ లో నిర్వహిస్తున్న వేసవి ఉచిత కరాటే శిక్షణా శిబిరాన్ని వచ్చేనెల 10వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అసక్తిగల విద్యార్థులు, యువత శిక్షణా శిబిరంలో పాల్గొనవచ్చని, తెలిపారు. మిగతా వివరాల కోసం 8106901565 నంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

22న టీస్ యూటీఎఫ్ ధర్నా



నవతెలంగాణ– మహబూబ్ నగర్

కేజీబీవీ యుఆర్ఎస్ సమస్యలపై ఈనెల 22న తెలంగాణ యూటీఎఫ్ ధర్నా నిర్వహించనున్నట్టు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్ రవికుమార్ తెలిపారు. శనివారం స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, అర్బన్ రెసిడెన్సియల్ స్కూల్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల కు అందరికీ మినిమం బేసిక్ పే ఇవ్వాలన్నారు.రెగ్యులర్ ఉద్యోగులకు వర్తింపజేసే సెలవులు మంజూరు చేయాలన్నారు. కేర్ టేకర్ల ను నియమించాలనే తదితర సమస్యల సాధన కోసం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కలెక్టరేట్ ధర్నా సోమవారం ఉదయం 10గం.ల కు స్థానిక టీటిడి కళ్యాణ మండపం వద్ద ఉండే ధర్నాచౌక్‌లో ఉంటుదన్నారు. ఈ ధర్నా కార్యక్రమానికి కేజీబీవీ, యుఆర్ఎస్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్. కిష్టయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. నర్సిములు, జిల్లా కార్యదర్శులు మన్యం, అజయ్,హేమంత్ కుమార్,తిరుపతమ్మ కృష్ణయ్య, ఆడిట్ కమిటీ కన్వీనర్ శివరాజ్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

నవ తెలంగాణ– మిడ్జిల్

గ్రామాలు అభివృద్యే ప్రభుత్వ లక్ష్యమని గతంలో ప్రభుత్వాలు గ్రామాల అభివృద్ధి పట్టించుకోలేదని ముఖ్యమంత్రి కేసీఆర్ రాజకీయాలకతీతంగా అన్ని గ్రామాలు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రాణి పెట్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీని నిర్మాణానికి ఎంపీపీ సుదర్శన్ తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. నూతన గ్రామ పంచాయతిగా ఏర్పాటు చేసుకోవడంతో పాటు అంతర్గత రోడ్ల అభివృద్ధి కోసం 4ఏళ్లలో దాదాపు 60 లక్షల నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా 20 లక్షల రూపాయలతో నూతన గ్రామ పంచాయతీ భవనం మంజూరు చేయడంతో పాటు ప్రజల ఆరోగ్య అవసరాల నిమిత్తం మిని ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణం కోసం 20 లక్షలతో పనులు జరుగుతున్నాయన్నారు. దాదాపు10 లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించడం జరిగిందని. విద్యార్థుల కోసం నూతన భవనం నిర్మాణం కోసం 10 లక్షల రూపాయల నిధులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. వీటితో పాటు రైతు సోదరుల కోసం నూతన రైతు వేదిక నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం నిధులు కేటాయించినట్లు తెలిపారు. అంతకు ముందుకు బొడ్రాయి కోట మైసమ్మ దేవాలయాలు ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలోనూ పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య జెడ్పీటీసీ శశిరేఖా బాలు, పిఎసిహెచ్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు సుధా బాల్‌రెడ్డి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎల్లయ్య యాదవ్, సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు జంగారెడ్డి, సర్పంచ్ లు నిరంజన్, సంయుక్త జైపాల్ రెడ్డి, సీతమ్మ బాల్రెడ్డి, వ్యవసాయ అధికారి సిద్దార్థ, ప్రతాప్‌రెడ్డి,మార్కెట్ డైరెక్టర్లు కడయ్య,వీరారెడ్డి,శ్రీను వాసులు గుప్తా,నవీన్ చారి, బంగారు,భీమ్ రాజ్, జగన్ గౌడ్, గోపాల్, సురేష్, వెంకొబ, ఉపసర్పంచ్ రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

అభివృద్ధి వల్ల పేదలకు ఇబ్బంది కానివ్వం

- రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన వారికి ప్లాట్లు, ఇండ్లు
- రాష్ట్ర మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ –మహబూబ్ నగర్

రోడ్డు నిర్మాణంలో భాగంగా ఇండ్లు కోల్పోయిన వారందరికీ ఇంటి స్థలాలు, ఇండ్లు కేటాయించి న్యాయం చేస్తున్నామని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. అభివృద్ధి వల్ల పేదలు నష్టపోకూడదన్నదే తమ ప్రధాన ఉద్దేశమని, అభివృద్ధి పనులు జరుగుతున్న క్రమంలో వారికి నష్టం జరిగితే అన్ని విధాల అండగా ఉంటున్నామని అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎనుగొండలో రోడ్డు విస్తరణలో భాగంగా ఇండ్లు కోల్పోయిన వారితో మైసమ్మ దేవాలయం సమీపంలో మంత్రి మాట్లాడారు. వారికి అన్ని విధాల న్యాయం చేస్తామని తెలిపారు. బాధితుల వివరాలన్నీ తీసుకొని వారికి వెంటనే ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు.

ఇప్పటివరకు పట్టణంలో నిర్మించిన బైపాస్ రోడ్డు, అప్పనపల్లి రెండో రైల్వే బ్రిడ్జి నిర్మాణంలో ఇండ్లు, స్థలాలు, భూములు కోల్పోయిన వారందరికీ న్యాయబద్ధంగా పరిహారం అందించి ఆదుకున్నామని మంత్రి తెలిపారు. నిత్యం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని వారికి చిన్న నష్టం కూడా జరగకుండా చూసే బాధ్యత తమపై ఉందన్నారు. జడ్చర్ల నుంచి మహబూబ్ నగర్ వరకు జరుగుతున్న ఫోర్ లైన్ రోడ్డు పనుల్లో భాగంగా ఎనుకొండ వద్ద కొంతమేర పెండింగులో ఉన్న రోడ్డు విస్తరణ చేపట్టేందుకు సహకరించాలని, అన్ని విధాలా న్యాయం చేస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. అంతకుముందు రోడ్డు విస్తరణలో భాగంగా ఏనుగొండ మైసమ్మ దేవాలయం బోర్ మూతబడగా నూతనంగా ఏర్పాటుచేసిన బోరును మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. అనంతరం అక్కడ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులకు పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, గౌరెల పెంపకం దారుల సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు శాంతయ్య యాదవ్, కౌన్సిలర్లు కిషోర్ కుమార్, అంజాద్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ ఓపెన్ ప్లాట్ల బహిరంగ వేలం : కలెక్టర్

నవ తెలంగాణ– మహబూబ్ నగర్

అమిస్తాపూర్ వద్దనున్న సారిక టౌన్షిప్ లోని ఓపెన్ ప్లాట్ లకు జూన్ 6 తేదీ,పోతులమడుగు టౌన్ షిప్ లోని ఓపెన్ ప్లాట్ లకు జూన్ 5,6 తేదీ లలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బాదం రామస్వామి ఆడిటోరియంలో ఈ రెండు టౌన్ షిప్ లలో ఖాళీగా ఉన్న 193 ఓపెన్ ప్లాట్ల కు బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. అమిస్తాపూర్ లోని సారిక టౌన్ షిప్ లో ఉన్న ఓపెన్ ప్లాట్ లకు జూన్ 5 వ తేదీ మహబూబ్‌నగర్ లోని బాదం సరోజిని ఆడిటోరియంలో బహి రంగ వేలం నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ ప్లాట్లు 60 చదరపు గజాలు మొదలుకొని, 266 చదరపు గజాల వరకు ఉన్నాయి. వీటికి కనీస ధర 7 వేల రూపాయలు మరియు 8 వేల రూపాయలు నిర్ణయించినట్లు తెలిపారు. పోతులమడుగు టౌన్షిప్ లో ఉన్న ప్లాట్లు 140 చదరపు గజాలు మొదలుకొని 400 చదరపు గజాలు వరకు ఉన్నాయని, వీటికి కనీస ధర 5500 మరియు 6000 రూపాయల వరకు నిర్ణయించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ ప్లాట్ లకు నిర్వహించే బహిరంగ వేలంలో పాల్గొనేవారు ధరావత్తు కింద 10000/- రూపాయలు చెల్లించాలని కలెక్టర్ తెలిపారు.బ్యాంకు డిడి లను బాదాం రామస్వామి ఆడిటోరియం లో సమర్పించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ 2 లే -అవుట్లు పూర్తిగా ప్రభుత్వ ఆధ్వర్యంలో రూపొందించి, అనుమతించిన లే-అవుట్లని ,ఎలాంటి చిక్కులు గాని, వివాదాలు కానీ లేవని, వెంటనే ఈ ప్లాట్లలో నిర్మాణాలను కూడా చేపట్టేందుకు నివాసము మరియు బహుళ ప్రయోజనాలు ఉన్న ప్లాట్ లని తెలిపారు. అదే విధంగా భూమికి సంబంధించి ఎలాంటి మార్పులు చేయాల్సిన అవసరం కూడా లేదని, ముఖ్యమైన ప్రాంతాలలో ఈ ప్లాట్లు ఉన్నాయన్నారు. అన్ని వసతులతో ,అంతర్గత రహదారుల నిర్మాణం, వీధి దీపాలు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రణాళిక బద్ధంగా ఈ లే-ఔట్లను ప్రభుత్వమే అభివృద్ధి చేసిందని తెలిపారు. అన్ని వివరాలతో పాటు, సైటుకు సంబంధించిన వివరాల బ్రోచర్లను , వెబ్ సైట్ https:// mahabubnagar. telangana.gov.in% కానీ లేదా %unda. gov.in./auctions/ tsiic. telangana.gov.in% లేదా %swa-gruha. telangana.gov.in లో పొందవచ్చు అని ఆయన వెల్లడించారు. అలాగే ఫోన్ నంబర్లు 08542-241165,76 75075365 లేదా 7993455775 కు సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు. .

రైతులపై రైస్ మిల్లు యజమాన్యం చేతివాటం : సీపీఐ(ఎం)





నవతెలంగాణ–గండీడ్

రైతులు పండించిన ధాన్యానికి బస్తాకు కిలో చొప్పున తరుగు విధించడంతో రైతులు ఆగ్రహించి శనివారం మండలపరిధిలోని సల్కర్ పేట్ గ్రామం మహబూబ్ నగర్ కోస్గి ప్రధాన రహదారిపై సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్,జిల్లా కమిటీ సభ్యులు గుండాల నర్సింలు స్థానిక గ్రామ సర్పంచ్ జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా గుండాల నర్సింలుమాట్లాడుతూ రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో తూర్పు పట్టి మాచర్ 14శాతం ఉన్న ధాన్యాన్ని,ఏఈఓలు టోకెన్ల ద్వారా రైతుల నుండి ప్రతి బస్తాకు 41 కిలో 250 గ్రాములు చొప్పున తూకం చేసి రైస్ మిల్లులకు పంపిస్తున్నారు.కానీ శ్రీలక్ష్మిబాలాజీ రైస్ మిల్లు వారు అదనంగా తూర్పు పట్టిన ధాన్యానికి కూడా బస్తాకు కిలో చొప్పునతరుగుతీసి,వారి ఇష్టానుసారంగా గ్రేడ్లు నిర్ణయిస్తున్నారని వారు తెలిపారు. అంటే రైతు నుండి బస్తాకు రెండున్నర కిలోలు తీస్తున్నారని తెలిపారు. సల్కర్ పేట్ గ్రామ ఐకెపి సెంటర్ నుండి 15వ తేదీ నాడు 720 బస్తాలకు గాను 288 క్వింటాళ్ల ధాన్యాన్ని పంపించగా తరుగు తీసి 707 బస్తాలు,282 క్వింటాళ్ల ధాన్యంగా ట్రక్ సీటు ఇచ్చారు. సుమారుగా 13 బస్తాలు కట్ చేసి ఐదు క్వింటాళ్ల 20 కిలోలుతరుగు తీశారని రైతులు వాపోతున్నారు.ఇలా మండలంలోని అన్ని కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యంపై తరుగు విధించి రైతులకు తీవ్ర నష్టాన్ని మిగులుస్తున్నారని తెలిపారు. మండలంలో ఎన్నోసార్లు రాస్తారోకోలు నిర్వహించిన,ప్రజా ప్రతినిధులకు అధికారులకు తెలిపిన చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, రైస్ మిల్లు యాజమాన్యంపై చర్య తీసుకోకుంటే సోమవారం కలెక్టరేట్ ముట్టడి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. రోడ్డుకు ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు వచ్చి రైతులను సముదాయించారు .అయినా వినకపోవడంతో ఎంపీడీవో రూపేందర్ రెడ్డి చేరుకొని రైస్ మిల్ల యజ మానులపై శాఖపరమైన చర్యలు తీసుకుం టామని హామీ ఇవ్వడంతో ధర్నాని విరమించారు. కార్యక్రమంలో గ్రామాల రైతులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

నవ తెలంగాణ మహబూబ్ నగర్

వీఆర్ఏ జేఏసీ మహబూబ్ నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలాభిషేకం చేశారు. శనివారం తెలంగాణ చౌరస్తాలో వీఆర్ఏలను అంబేద్కర్ నూతన సచివాలయం మొదటి మంత్రివర్గ సమావేశంలో పే స్కేల్ ను ఆమోదించిన సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. జూన్ 2 తేదీన తెలంగాణ అవతరణ దినోత్సవము సందర్భంగా పే స్కేలు అమలు చేసి కుటుంబాలను ఆదుకోవాలని జిల్లా జాక్ చైర్మన్ రాం చంద్రయ్య ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ కన్వీనర్ సాయన్న కో కన్వీనర్ గోవింద ,అడ్డకల్ మండల చైర్మన్ అంజమ్మ, జడ్చర్ల మండల చైర్మన్ ఆంజనేయులు, భూత్పుర్ మండల చైర్మన్ చంద్రయ్య, కోయిల్ కొండ మండల చైర్మన్ భీమన్న, మహమ్మాదబాద్ మండల చైర్మన్ గంగాధర్ దేవరకద్ర మండల చైర్మన్ సహదేవుడు తదితరులు పాల్గొన్నారు.



కార్యాలయాలన్నీ పరిశుభ్రంగా ఉండాలి : కలెక్టర్

నవ తెలంగాణ వనపర్తి : ఐడీఓ.సి. లోని అన్ని శాఖల కార్యాలయాలను పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా అధికారులకు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని అన్ని కార్యాలయాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి శనివారము "క్లీన్ అండ్ గ్రీన్ డే" గా పాటిస్తూ ఆయా కార్యాలయాలను, పరిసరాలను శుభ్రం చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రతి అధికారి టేబుల్ పై అధికారి పేరుతో పాటు హోదాతో కూడిన బోర్డు ఉండాలన్నారు. ప్రతి టేబుల్ పై ఒక మొక్కను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి కార్యాలయము ఆకర్షణీయంగా కనిపించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా అధికారులు, సిబ్బంది ఉన్నారు.

నవతెలంగాణ వనపర్తి
2
ఆదివారం 21 మే 2023

ట్రాక్టర్ బోల్తా ఇద్దరి యువకులు మృతి

మహమ్మదాబాద్ : ట్రాక్టర్ బోల్తా పడి ఇద్దరి యువకులు మృతి చెందిన ఘటన శనివారం మండల పరిధిలోని కంచింపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ర్యాకం రాజయ్య దగ్గర ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తున్న రాకముల రమేష్ వారి చేను కోసినా పొలంలో గడ్డిని ట్రాక్టర్ జంబుతో గడ్డి కుప్ప వేస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. ట్రాక్టర్ను రివర్స్ తీసుకునే ప్రయత్నం ట్రాక్టర్ పెద్ద చక్రం రాయిపై ఎక్కడంతో భయానికి గురైన డ్రైవర్ ఎక్సలేటర్ స్పీడ్ పెంచడంతో వెనకాల ఉన్న పెద్ద వడ్డు పైనుంచి ట్రాక్టర్ కింద పడింది. దీంతో ట్రాక్టర్ నడుపుతున్న డ్రైవర్ రమేష్ ట్రాక్టర్ పడడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. కుటుంబ సభ్యులు బంధువుల రోదనలు మిన్నంటాయి.

పట్టాదారులకు ఇళ్ల స్థలాలు చూపాలి

- సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం మబ్బుగుటన సందర్శన



నవతెలంగాణ వనపర్తి

వనపర్తి శివారు సర్వే నెంబరు 974లో మబ్బుగుటలో పేదలకు 2008లో ఇచ్చిన ఇళ్ల స్థలాల పట్టాదారులకు స్థలాలు చూపాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేసింది. శనివారం మబ్బుగుట్ట స్థలాన్ని సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం మబ్బుగుట్ట లోని ఇండ్ల స్థలాలను పరిశీలించింది. మబ్బుగుట ప్రాంతంలో పేదలకు ఇచ్చిన స్థలాన్ని సర్వే చేయించి, లబ్ధిదారులకు చూయించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం. డి.జబ్బార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్టాంజనేయులు డిమాండ్ చేశారు. 2007, 2008లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇండ్ల స్థలాలు ఇవ్వాలని స్థలాలు చూపాలన్నారు. సర్వే నెంబరు 974 పీర్లగుట్ట,మబ్బుగుట్ట, అప్పయ్యపల్లి శివారు 143, 145 సర్వే నెంబర్లలో జెండాలు పాతి గుడిసెలు వేయగా 2008 అక్టోబర్ లో 685 మందికి పట్టాలిచ్చారన్నారు. కానీ నేటికీ స్థలాలు చూపలేదు. వసతులు కల్పించలేదన్నారు. కానీ ఇప్పుడు పీర్లగుట్టలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించారని, మీడియా జర్నలిస్టులకు స్థలాలు చూపుతున్నారన్నారు.

ఇది మంచి పరిణామమే అయినా కానీ ఇప్పటికీ మిగిలిన స్థలము ఉన్నదన్నారు. ఆ స్థలమైన పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అప్పయ్యపల్లి శివారు సర్వే నెంబర్ 143, 145 లో కూడా పట్టాలిచ్చారన్నారు. ఆ స్థలంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించారన్నారన్నారు. అయినా ఇంకా మిగిలి ఉన్న స్థలంలో ఈ పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మళ్లీ పోరాటం నిర్వహించి ఇండ్ల స్థలాలు సంబంధించి గుడిసెలు వేసుకుంటారని పేదలకు పిలుపునిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్, మంత్రి నిరంజన్ రెడ్డి లు ఇప్పటికైనా స్పందించి గతంలో ఇచ్చిన పట్టాదారులకు, ఇతర పేదలకు స్థలాలు సర్వే చేయించి ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ఇంటి నిర్మాణానికి వసతులు కల్పించి కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు మొత్తం ఒక ఇంటికి 15 లక్షలు ఇంటి నిర్మాణానికి మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి డి. కురుమయ్య, పట్టణ నాయకులు జి మదన్, పరమేశ్వర చారి,రాబర్ట్, ఎన్‌రాములు, బీసన్న తదితరులు పాల్గొన్నారు.

30న ఐక్యవేదిక ఆత్మగౌరవ బహిరంగ సభ

నవతెలంగాణ వనపర్తి రూరల్

స్థానిక ప్రజల ఐక్యవేదిక ఆత్మగౌరవం బహిరంగ సభ జూన్ 30 న రాజీవ్ చౌరస్తా లో నిర్వహించడం జరుగుతుందని ఈ సభకు జిల్లా ప్రజలు అత్యధికంగా తరలిరావాలని దళిత రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గంధం సుమన్ మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన వనపర్తి అసెంబ్లీ నియోజవర్గం స్థానిక ప్రజలు ఓట్లు అధికంగా ఉన్నాయని స్థానికులమే ఎమ్మెల్యేగా పరిపాలన చేయగలమన్నారు. జిల్లా కేంద్రంలో విద్యావంతులు ఉద్యోగస్తులు వ్యాపారస్తులు రైతులు నిరుద్యోగులు కార్మికులు కూలీలు అన్ని రాజకీయ పార్టీలు కుల సంఘాలు ఉన్నాయన్నారు. మన వనపర్తి స్థానిక నియోజకవర్గం ప్రజలందరూ ఒక్కసారి ఆలోచించాలని లేదంటే వందేళ్ళైనా మనం ఎమ్మెల్యేలను కాలేమని దానికోసం జిల్లా ప్రజలందరూ సహకరించాలని వనపర్తి ప్రజలు ఎమ్మెల్యేగా సమర్ధవంతమైన పరిపాలన చేయగల మని మన ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నిరూపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్ తరానికి స్థానికులు ఎమ్మెల్యే లేరని చెప్పుకోకుండా ఉండకూడదని మన వనపర్తి అసెంబ్లీ నియోజవర్గం స్థానిక ప్రజలు ఐక్యవేదిక ఆత్మగౌరవం బహిరంగ సభ జూన్ 30న వనపర్తి రాజీ చౌరస్తాలో ప్రతి మండలం గ్రామం పట్టణ ప్రజలు భారీగా తరలిరావాలని ఆయన కోరారు.

నీటి సమస్య పరిష్కారం కోసం చర్యలు : చైర్మన్

నవతెలంగాణ -వనపర్తి రూరల్

వనపర్తి పట్టణంలో నీటి సమస్య పరిష్కారం కోసం శనివారం కొత్తకోటకు దగ్గరలో గల గుంపుగట్టు దగ్గర ఉన్న నీటి ట్యాంకులను మంత్రి నీళ్ల నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు వనపర్తి మున్సిపల్ చైర్మన్ ఏర్పుల గట్టు యాదవ్ పరిశీలన చేశారు. వేసవికలంలో జిల్లా ప్రజల దాహార్తిని తీర్చడానికి నీటి ఎద్దడి నివారణకు త్వరగా పనులు పూర్తిచేయాలని చేయాలని మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, ఏఈ, మిషన్ భగీరథ అధికారులను చైర్మన్ ఆదేశించారు. వేసవికాలంలో వనపర్తి పట్టణ ప్రజలు మంచినీటి కొరకై ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్, మహ్మద్ రహీం, మున్సిపల్ అధికారులు ఉన్నారు.

పట్టణాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు

నవ తెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు అమరచింత పట్టణాలు సిడిఎంఏ ఆదేశానుసారం వివిధ మున్సిపాలిటీ కేంద్రాలలో శనివారం పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా అవార్డులలో వివిధ సమీకృత భవనాలు ప్రత్యేకతలు వేసి ఆ కాలనీ ప్రజలు వారి ఇంట్లో పరిసరాల్లో ఉన్న ప్లాస్టిక్ వస్తువులు పాత దుస్తులు వస్తువులు వివిధ ప్రత్యేకతలు ఏర్పాటు చేశారు వీటి దెబ్బలను ప్రజలు వారి సామాన్లను వస్తువులను తెచ్చి వేశారు. కార్యక్రమంలో ఆయా వార్డులలోని కౌన్సిలర్లు మున్సిపల్ వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి కమిషనర్ రమేష్ మున్సిపల్ సిబ్బంది కార్మికులు ఆయా అవార్డు ప్రజలు పాల్గొన్నారు. అమరచింత., అపరిచిత పట్టణంలో పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా వివిధ వార్డులలోని కాల్వలను శుభ్రపరచడం వంటి కార్యక్రమాలు చేపట్టారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోపి కమిషనర్ మహమ్మద్ కాజా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ కాలేజీలకు దరఖాస్తు చేసుకోండి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

ఈ సంవత్సరం పదవ తరగతి లో 7.0 జిపిఏ సాధించినటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, వికలాంగ, విద్యార్థులు కార్పొరేట్ కాలేజీలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం షెడ్యూల్ ను నిర్ణయించిందని సోషల్ వెల్ఫేర్ అధికారి సుషిత తెలిపారు దరఖాస్తు చేసుకునేవారు ఈనెల 22 నుంచి జూన్ 3 వరకు ఈపాస్ వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.

27న రాష్ట్ర సదస్సు

నవ తెలంగాణ- ఆత్మకూరు

చిన్నచింత కుంట మండల కేంద్రంలో శనివారం గ్రామపంచాయతీ కార్మికుల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించినట్లు తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి అరుణ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 27వ తేదీన రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర సదస్సుకు గ్రామపంచాయతీ కార్మికుల భవిష్యత్ కార్యాచరణ ప్రకటన జరిగిందన్నారు. ఈ క్రింది విధంగా కార్యక్రమాలు అన్ని జిల్లాలో అమలు అయ్యే విధంగా ఐఎఫ్‌టియు నాయకులు కృషి చేయాలని కోరారు .మే 10 నుంచి 25 వరకు ఉమ్మడి జిల్లాలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా సదస్సులు నిర్వహించాలి. మే 26న గ్రామపంచాయతీ సర్పంచ్ లేదా కార్యదర్శికి వినతి పత్రాలు ఇవ్వాలి ,మే 29 తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రాలు ఇవ్వాలన్నారు.కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఐఎఫ్టియు అధ్యక్షుడు దేవదానం, గ్రామపంచాయతీ కార్మికులు వినోద్, కురుమన్న, ప్రవీణ్ ,తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల పర్యవేక్షణ లేదు

నవ తెలంగాణ- పాన్‌గల్

ఉపాధి కూలీల పర్యవేక్షణ లేదని తెలంగాణ గిరిజన సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి ఏం బాల్య నాయక్ తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయడంలో రెండు ప్రభుత్వాలు విఫలమైందన్నారు ఉపాధి హామీ చట్టాన్ని కుదింపు చేయడానికి ప్రభుత్వం పునుకుంటుందని వారు విమర్శించారు శనివారం వివిధ తండాలో తెలంగాణ గిరిజన సంఘం బృందం పాన్గల్ మండలం శాఖాపురం తండా, అన్నారం తండా తెల్ల రాళ్లపల్లి తండా లో గిరిజన బృందం తండాలో సందర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం ఇలా ప్రధాన కార్యదర్శి ఏం బాల్య నాయక్ మాట్లాడుతూ తీవ్ర ఎండలో ఉపాధి కూలీలు పని చేసే ప్రదేశంలో ఇలాంటి వసతులు లేవని విమర్శించారు. ఉపాధి హామీ చట్టం ప్రకారం పనిచేసే ప్రదేశంలో టెంటు, మంచినీటి మౌలిక వసతులను కల్పించవలసిన ఉంది కానీ ఈ ప్రభుత్వాలు ఇలాంటి వసతులు కూలీలకు కల్పించడం లేదని విమర్శించారు. కొలతలు లేకుండా ప్రతి ఒక్కరికి పని కల్పించి 600 కూలీలు ఇవ్వాలని కోరారు. కానీ కొలతలు ప్రకారంగా 150 కూలి ఇస్తున్నట్లు ఉపాధి కూలీలు పేర్కొన్నారు వారు వివరించారు. ప్రభుత్వం ఉపాధి కూలీలకు మౌలిక వస్తువులు కల్పించి జాబ్ కార్డు ఉన్న ప్రతికూలికి పని కల్పించి కొలతలులేకుండా కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మొక్కలు నాటడం తప్పు కాదు, వృక్షాల వాళ్ళ ప్రాణహాని ఉండకూడదు

నవ తెలంగాణ- రేవల్లి



నాగపూర్ గ్రామంలో ఊరు వెనుకల ఉన్నా "కానుగా మొక్కలు " నాటడం వలన, ఇప్పుడు ఆ మొక్కలు వృక్షాలుగా మారాయని గ్రామస్తులు తెలిపారు. చెట్లు పెంచడం తప్పు కాదు చెట్ల వల్ల సమస్య ప్రజలకు రాకూడదు అన్ని గ్రామస్తులు తెలిపారు. ఆ వృక్షాలు గుంపు గుంపులు గా అడవిగా మారి ఇండ్లకు దగ్గరగా భారీ కొమ్మలుగా పెరిగాయన్నారు. దినివల్ల పాములు, కొండ చిలువలు, నాగు పాములు మరియు జెర్రిలు ,మృగా అడవి పందులు ఇండ్ల మధ్యలోకి వస్తున్నాయని తెలిపారు.నాగపూర్ గ్రామంలో పల్లె నిద్రకు వొచ్చిన అధికారులు సమస్యను పరిష్కరించలేదని పట్టించుకోలేదని గ్రామస్తులు మండి పడుతున్నారు. దీని గురించి పై అధికారులు ఆలోచించి పరిష్కారం చేయాలని గ్రామస్తులు కోరారు.

త్వరగతిన పనులు పూర్తి చేయండి : ఎమ్మెల్యే

నవ తెలంగాణ- కొత్తకోట



కొన్ని దశాబ్దాల కల మరి కొన్ని రోజుల్లో నెరవేరుతుందని పనులు త్వరిగతిన పూర్తి చేయాలని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం కొత్తకోట మండలం కనిమెట్ట పాతజంగమయపల్లి మధ్య ఉకచెట్టివాగుపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 12.30 కోట్ల తో చేపట్టిన బిడ్జ్ నిర్మాణం పనులను నాణ్యవ ంతంగా ఉండాలని అధికారులను కాంట్రాక్టర్లను ఆదేశించారు. వర్షాకాలంలో వాగులో వరదలు వస్తే పడవలలో ప్రయాణించాల్సిన దుస్థితి ఉండేదని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో వంతెన నిర్మాణ కొరకు నిధులు ఇచ్చారని చెప్పారు. ఎక్కడ లేని విధంగా పైల్ టెక్నాలజీ తో బిడ్జ్ నిర్మాణం కొనసాగుతుందని ముఖ్యమంత్రి సహకా రంతో నియోజకవర్గంలో అప్పరాల, పామాపురం, పోల్కంపల్లి, నిజలపూర్, చిన్న చింతకుంట, దేవరకద్ర గ్రామాలలో బిడ్జ్ నిర్మాణంలు కొన్ని పూర్తి చేసుకున్నమని మరి కొన్ని పూర్తి దశలో ఉన్నాయని అన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో ఇప్పటికే 21 చెక్ డ్యామ్ లు నిర్మించుకున్నామని,ఇంకా కొత్తగా 9 చెక్ డ్యామ్ లు మంజూరు చేసుకున్నామని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేషవ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ విశ్వేశ్వర్, కనిమెట్ట సర్పంచ్ రాణి పరమేష్, వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు,జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అమ్మపల్లి బాలకృష్ణ, సుభాష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు..

వడదెబ్బపై అవగాహన



ఆత్మకూరు : మండల పరిధిలోని ఆరేపల్లి గ్రామంలో గ్రామస్తులకు వడదెబ్బపై హెల్త్ సూపర్వైజర్ సురేందర్ గౌడ్ కల్పించారు. ఎండ వేడిగాలలో వస్తుందని దీని లక్షణాలు తీవ్రమైన శరీర ఉష్ణోగ్రత పెరగటం, తీవ్రమైన తలనొప్పి ఉండటం ,నివారణకు నేరుగా ఎండలో తిరగకూడదు తలపై టోపీ లేదా రుణాలు లేకుండా ఎండలు తిరగరాదు ఓఆర్ఎస్ పైకి నీటిలో కలుపుకుని తాగాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు సరిత, అంగన్వాడీ టీచర్లు ఆశమ్మ ,నర్సు బాయ్, ఆశ కార్యకర్తలు లలిత,కథలమ్మ పాల్గొన్నారు.

పిడుగుపాటుకు ఆవు, ఎద్దు మృత్యువాత

బల్మూరు : మండల పరిధిలోని అనంతవరం గ్రామంలో శనివారం సాయంత్రం తిరుగుబాటు వర్షాలకు ఆవు ఎద్దు మృత్యువాత పడిన సంఘటన జరిగింది. గ్రామానికి చెందిన బాధితుడు మెట్టకడుపుల సాయిలుమృత్యువాత పడిన ఆవు ఎద్దు విలువ 70,80వేల వరకు ఉంటుందని తెలిపారు.

కొత్తకోటను మరింత అభివృద్ధిచేసుకుందాం

కొత్తకోట : కొత్తకోట మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసుకుందామని, అందుకు పార్టీలకతీతంగా అందరూ సహకరించాలని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం కొత్తకోట మున్సిపాలిటీతో పాటు వివిధ గ్రామలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామంలో మత్స్యకారులకు సభ్యత్వ కార్డులు పంపిణీ చేశారు. అలాగే గ్రామంలో ఎస్సి కమ్యూనిటీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అదేవిధంగా అక్కడే డాక్టర్ బీఆర్ అంబెద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత కొత్తకోట మండలం మిరాసిపల్లి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. కొత్తకోట మున్సిపాలిటీ పరిధిలో 7లక్షల నిధులతో నిర్మించిన నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించారు. మున్సిపాలిటీలో 8 రోజుల పాటు జరిగే శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా పారిశుద్ధ్య పనులను ప్రారంభించారు. మున్సిపాలిటీ లో వనపర్తి రోడ్ లో రోడ్ ఇరువైపులా నిర్మించిన సైడ్ లైటింగ్ ను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. మున్సిపల్ కాంప్లెక్స్ లో నిర్మించిన 2 అదనపు గదులను ప్రారంభించారు. అదేవిధంగా మున్సిపాలిటీ కేంద్రంలో ఉర్దూ షురూ కం షాదీఖాన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం కొత్తకోట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేసిని విశ్వేశ్వర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సీడీసీ చైర్మన్ చెన్నకేషవ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, కో ఆప్షన్ సభ్యుడు మిషేక్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అమ్మపల్లి బాలకృష్ణ, బాలనారాయన, కొండారెడ్డి, సుభాష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి

నవతెలంగాణ- వనపర్తి



ఉపాధి కూలీల పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, సీనియర్ మేట్ల యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. వారి ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలో వ్యవసాయ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు శ్రీను నాయక్ గార్ల అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా ను ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. ఆంజనేయులు మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద పనిచేస్తున్న ఉపాధి కూలీలకు 9 వారాలు పని చేసినా కూలీలకు డబ్బులు నేటికీ ఇవ్వలేదన్నారు. 45 సెల్సియస్ డిగ్రీల ఉష్ణోగ్రతలు ఉన్న పనుల దగ్గర కనీసం నీడ వసతి లేదన్నారు. పనుల దగ్గర మంచినీళ్ల సౌకర్యం కూడా లేదన్నారు. రవాణా సౌకర్యం కూడా లేదని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూడా అందుబాటులో పెట్టడం లేదన్నారు. పనిముట్లు కు డబ్బులు ఇవ్వడం లేదన్నారు. గతంలో మాదిరిగా ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిఆర్‌డిఏ ఇంచార్జి పి డి కృష్ణయ్యకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు అజయ్, సీనియర్ మేట్లు శ్రీను నాయక్, కవిత, వసి రామ్, నిరంజన్, నరసింహ గౌడ్, రాంజ్య ప్రసాద్, నందిమల్ల రాములు మద్దిలేటి మహేష్ పాల్గొన్నారు.

బతుకమ్మలతో వీవోఏలు నిరసన



నవతెలంగాణ- కొత్తకోట

వీఓఏ ల నిరవధిక సమ్మె 34 వ రోజుకి చేరింది. అందులో భాగంగా శనివారం వీఓఏ లు కొత్తకోట మండల కేంద్రము లో బతుకమ్మను ఏర్పాటు చేసి బొడ్డెమ్మ లతో పాటలు పాడి నిరసన చేశారు.అనంతరం దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డికి వీఓఏ లు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, వీఓఏల మండల అధ్యక్షులు నరసింహులు, మంజులత, శ్రీవాణి, సీతమ్మ నందిని, మాన్సురు, శ్రీనివాస్, అనిత, అరుణ, శ్రీలత, నీరజా, పల్లవి, శారద, అంజనమ్మ, లావణ్య, పుస్పలత, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్ : ప్రభుత్వం చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని శనివారం పాన్ గల్ మండల కేంద్రంలో ఐకేపీ వీఓఏ లు మండల అధ్యక్షులు రాజు గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. 3900/- రూపాయలు నెలకు ఇస్తున్నారని ,ధరలు ఆకాశాన్ని తాకాయి. వేతనాలు పెంచకపోవడం అన్యాయమన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26,000 /- ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ వీవోఏ ఉద్యోగుల సంఘం మండల నాయకులు, శేషయ్య, భాగ్యమ్మ. నీలమ్మ, శశికల, స్వరూప, మమత,లక్ష్మీ, ధర్మయ్య, బాలరాజ్, కృష్ణయ్య, నరేష్, రాజు,తదితరులు పాల్గొన్నారు

ఆధార్ కార్డు అప్డేట్ కేంద్రం పరిశీలన

నవ తెలంగాణ -పాన్‌గల్

పాన్గల్ మండల పరిధిలోని తెల్ల రాళ్లపల్లి తండాలో ఏర్పాటుచేసిన ఆధార్ ఆపరేట్ కేంద్రాన్ని శనివారం పాన్గల్ ఎంపీడీవో, నాగేశ్వర్ రెడ్డి తహసీల్దార్ చక్రపాణి గ్రామ సర్పంచ్ శాంతమ్మ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డును అప్డేట్ చేసుకోవడానికి ప్రతి గ్రామాల్లో కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ కార్యదర్శి నర్మదా, గ్రామాల్లో వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే, ప్రజా సంక్షేమం

నవతెలంగాణ -వనపర్తి రూరల్



వనపర్తి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి హత్ సే హత్ జోడు యాత్ర 36 వ రోజుకు చేరుకుంది. శనివారం ఇంటింటికి ఎమ్మెల్యే జిల్లెల్ల చిన్నారెడ్డి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీద ప్రజల, సొంత ఇంటి నిర్మాణం కోసం రూ 5 లక్షల ఆర్థిక సహా యం ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఇస్తామని తెలిపారు. అర్హులై నటువంటి వారికి 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు మేలు చేసే కాంగ్రెస్ ను ఆదరిస్తేనే పోరాటాలతో తెచ్చుకున్న తెలంగాణ ఆకాంక్షలతో పాటుగా వనపర్తి ప్రజలు ఆశలు నెరవేరుతావని ఆయన అన్నారు. అధికారంలో ఉన్నటువంటి ప్రభుత్వ వైఫల్యాలని ఎండగడుతు గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమానికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి టౌన్ అధ్యక్షులు చీర్ల చందర్, పిసిసి డెలిగేట్ కిరణ్ కుమార్, మత్స్యకార జిల్లా అధ్యక్షులు నందిమల్ల యాదయ్య ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి,టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, రామ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దివాకర్ యాదవ్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, వెంకట్ నారాయణ, పెంటన్న యాదవ్, రేవల్లి పర్వతాలు, కౌన్సిలర్ సుమిత్రయాదగిరి, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, తదితరులు పాల్గొన్నారు.


ప్రాథమిక సహకార సంఘాల బలోపేతం

- రాష్ట్ర సహకార సంఘం అధ్యక్షుడు రాజా వరప్రసాద్ రావు

నవ తెలంగాణ - వనపర్తి



ప్రాథమిక సహకార సంఘాలను బలోపేతం చేసి రైతులకు మెరుగైన సేవలు అందించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర సహకార సంఘం అధ్యక్షుడు రాజ వరప్రసాద్ రావు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కే. చంద్ర శేఖర రావు దూరదృష్టితో ఇచ్చిన సలహాలు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సూచనల మేరకు ప్రాథమిక సంఘాలను సందర్శించి లోటుపాట్లు తెలుసుకొని బలోపేతానికి తగు సూచనలు ఇచ్చేందుకు శనివారం మధ్యాహ్నం వనపర్తి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా వనపర్తి సహకార సంఘం కార్యాలయం సమావేశ హాల్లో వనపర్తి, గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాల సహకార సంఘాల జిల్లా అధికారులు, పి. ఎ.సి.ఎస్ చైర్మన్ లు కార్యవర్గ సభ్యుల తో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘాలను మరింత బలోపేతం చేసి రైతులకు మరిన్ని సేవలు చేయాలనేది రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన అని అన్నారు. కొన్ని సహకార సంఘాలు బాగా అభివృద్ధి సాధించాయనీ వారు అమలు చేస్తున్న కార్యాచరణను మిగిలిన సహకార సంఘాలు పాటించి బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. వనపర్తి, గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాల సహకార సంఘాలను ఒక క్లస్టర్ గా ఏర్పాటు చేసి సలహాలు సూచనలు చేసుకుంటూ బలోపేతం కావాలసిన అవసరం ఉందన్నారు.ఈ సమావేశంలో పీఎసీఎస్ అధ్యక్షుడు బి. వేంకటేశ్వర రావు, ఉపాధ్యక్షుడు పోతులపల్లి రాజు, డిసీఎం.ఎస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య, డీసీఓ వనపర్తి క్రాంతి నాగర్ కర్నూల్ పత్యా నాయక్, డి.సి. ఒ గద్వాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి కూలీలకు కనీస వసతులు కల్పించాలి



నవ తెలంగాణ - వంగూరు

ఉపాధి కూలీలకు కనీస వసతులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బండపల్లి బాలస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండ లంలోని జాజాలలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలను సందర్శించి వారితో మాట్లాడారు. గత సంవత్సరం చేసిన పనులకు నీతికి కూడా బిల్లు రావడం లేదని, రోజువారీగా చేస్తున్న పనికి 200 రూపాయలు మాత్రమే పడుతున్నాయని, 600 కూలి పడే విధంగా చర్యలు తీసుకోవాలని, 200 రోజులు పనిదినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎండలో పనులు చేస్తున్న మంచినీటి సౌకర్యం టెంట్లు మందుల కిట్లు పనిముట్లు సప్లై చేయకుండా అధికారులు తమతో పనులు చేస్తున్నారని వారు తెలిపారు. మూడు నాలుగు కిలోమీటర్ల దూరం రోజు నడిచి వెళ్లాలంటే ఇబ్బందవుతుందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రోజు ప్రారంభం కూలి పడేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రమాదవశాత్తు వడ దెబ్బ పని ప్రదేశంలో మరణించిన బీమా సౌకర్యం రూ. 10 లక్షలు కుటుంబానికి వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్వతమ్మ, సుమలత, జంగమ్మ, తిరుపతిరెడ్డి, సరిత, సాయిలు, లలిత, రేణమ్మ, కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల : మండల గువ్వలోనిపల్లిలో శనివారం ఉపాధి పనులు పరిశీలించి కూలీలతో ఎంపీడీవో లక్ష్మణ్ రావు మాట్లాడారు.. విపరీతంగా ఎండ లు ఉన్నాయని ఎండలు గమనించి ఉదయం సమయంలో పనులు చేసుకో వాలన్నారు. పని సమయంలో తాగునీటి సమస్య లేకుండా చూసుకోవాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధి కూలీలకు వివరించారు. ఎంపీడీవో లక్ష్మణ్ రావు, ఏపీవో సుదర్శన్, టెక్నికల్ అసిస్టెంట్ సింగోటం, పంచాయతీ సెక్రటరీ రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ రాము, ఉప సర్పంచ్ గీతవెంకట్, పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలు

కల్వకుర్తి: ప్రభుత్వ ఆస్పత్రిలో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన డయాలసిస్ కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో తిరిగి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు ప్రభుత్వ ఆస్పత్రులలో కార్పొరేట్ స్థాయిలో వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ శివరాం, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

జర్నలిస్టు సమస్యలు పరిష్కరించాలి

నవ తెలంగాణ- కందనూలు

జర్నలిస్టు సమస్యలు పరిష్కరించాలని బీఎస్ఎఫ్ బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు కే రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2014 ఎన్నికల హామీ ప్రకారం జర్నలిస్టులకు మౌళిక సదుపాయాలు కల్పించడంలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫల మైందని విమర్శించారు. ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జర్న లిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలన్నారు. ఈ రాష్ట్రంలో ఇప్ప టికే చాలా మంది జర్నలిస్టులు అద్దె ఇళ్లలో నివసిస్తూ కిరాయిలు కట్టలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమం కోసం ముఖ్యపాత్ర జర్నలిస్టులది ఉందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా సమయపాలన లేకుండా సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తూ ప్రజా సమస్యలను వెలికితీస్తున్న జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపుచూడడం తగదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని అర్హులైన జర్నలి స్టులందరికీ ఇండ్ల స్థలాలు, ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు.

బాల్య వివాహాన్ని అడ్డుకున్న సీటీం

నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి పట్టణంలో జరుగుతున్న బాల్య వివాహాన్ని సీటీం అధికారులు శనివారం అడ్డు కున్నారు. పట్టణంలోని ఓ కాలనీలో బాల్య వివాహం జరుగుతుందన్న సమాచారం సీడీపీవో వెంకటమ్మకు రావడంతో ఆమె నాగర్ కర్నూల్ సిటీం అధికారి విజయలక్ష్మికి సమాచారం అంద జేశారు. ఆమె వెంటనే స్పందించి నేరుగా పెళ్లి పందిరికి వెళ్లారు. అక్కడ బాల్య వివాహం జరుగుతుందని నిర్ధారించుకుని పెళ్లిని నిలిపివేశారు. వెంటనే మైనర్ బాలికను జిల్లా కేంద్రానికి తరలిం చారు. ఎక్కడైనా బాల్యవివాహం జరిగితే వెంటనే పోలీసులకు గాని అంగన్వా డీ అధికారులు కానీ సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచు తామని ఆమె అన్నారు. బాల్య వివాహాలతో అనేక అనర్థాలు చోటుచేసుకుంటాయని ఈ విష యంలో బాలికల తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని కోరారు.

పిడుగు పాటుకు మహిళా మృతి

నవతెలంగాణ - వంగూరు

పిడుగుపాటుకు మహిళా మృతి చెందిన సంఘటన చోటు చేసుకున్నది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన కటికర్ల కృష్ణమ్మ (53) పిడుగుపాటుకు మృతి చెందిందని, రోజువారీగా కూలి వెళ్లినట్టుగానే శనివారం సైదులు గౌడ్ కవులు తీసుకున్న పొలంలోకి వరి గడ్డి కుప్ప వేయటానికి కూలి పనులకు వెళ్లగా రూము మెరుపులు బలంగా రావడంతో అంతలోనే పిడుగుపాటుకు గురై మృతి చెందిన సంఘటన చోటు చేసుకున్నదని తెలిపారు. ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందజేయాలని పలువురు కోరారు.

పెన్షన్ రూ.10 వేలకు పెంచాలి

- ఎన్‌పీ ఆర్డీ రాష్ట్ర కార్యదర్శి ఏం అడివయ్య

నవతెలంగాణ -కందనూలు

వికలాంగుల పెన్షన్ 10వేలకు పెంచాలని, ఆసరా పెన్షన్ల మంజూరుకు ఆదాయ పరిమితి నిబంధన విధించే జీవో 17ను వెంటనే రద్దు కోసం రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేస్తామని ఎన్‌పీ ఆర్‌డీ రాష్ట్ర కార్యదర్శి ఏం అడివయ్య హెచ్చరించారు. శనివారం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం సీఐటీయూ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కోట్ల గౌతమ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ.. జిల్లాలో వికలాం గులకు రక్షణ లేకుండా పోతుందన్నారు. ప్రభుత్వ అధికారులు వికలాంగులను అవమాన పరిచేవిధంగా మాట్లాడుతున్నారని అన్నా రు. అధికారులు తమ వైఖరి మార్చు కోవాలని సూచించారు. సమస్యల పరిష్కా రం కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్తే ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 43.02 లక్షల మంది వికలాంగులు ఒక్కటి కంటే ఎక్కువ వైకల్యాలు కలిగిన వారు ఉన్నారన్నారు. రాష్ట్ర జనాభాలో 12.02 శాతం విక లాంగులు ఉన్నారన్నారు. జనాభా పెరుగుదలకు అనుగుణంగా సంక్షేమ పథకాల్లో 12 శాతం వికలాంగులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. వికలాంగుల కుటుంబాలకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలన్నారు. వైకల్య ధృవీకరణ పత్రం కలిగిన వికలాం గులకు బస్సులు, రైల్వేలలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న బ్యాక్ లాక్ పోస్టుల భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లా కేంద్రంలో వికలాంగులకు స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవారికి ఉచిత కోచింగ్ ఇవ్వాలన్నారు. ప్రతి గ్రామంలో వికలాంగులకు ప్రత్యేక గ్రూపులు ఏర్పాటు చేసి రుణాలు మంజూరు చేయాల న్నారు. ప్రభుత్వ ప్రైవేట్ సంస్థలు, సామూహిక ప్రాం తాలన్నీ అవరోధ రహితంగా మార్చాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్రూం ఇండ్ల లో వికలాం గులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో సంఘం అధ్యక్షుడు కోట్ల గౌతమ్, జిల్లా కార్యదర్శి పి.బలీశ్వర్, ఉపా ధ్యక్షు డు శ్రీనివాస్, జిల్లా నాయకులు బి వెంకటయ్య, గంగన్న, మహేష్, లలి త, లక్ష్మి, కృష్ణ, శ్రీధర్, రాజేందర్, ఆంజనేయ, శేశిధర్, ఆనంద్, రాజు పాల్గొన్నారు.



కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

మండలంలోని వివిధ గ్రామాల లబ్దిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ శనివారం మధ్యాహ్నం పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. 13 మందికి కల్యాణ లక్ష్మి చెక్కులు మంజూరు కాగా ముగ్గురికి షాదీముబారక్ చెక్కులు మంజూరైయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేస్తుందని అన్నారు. కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా ఎంతో మంది పేద ప్రజలకు మేలు జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ శాంతకుమారి, స్థానిక ఎంపీపీ మనోహర చెన్నకేశవులు, వైస్ ఎంపీపీ కొండూరు గోవర్ధన్, సింగిల్ విండో చైర్మన్ జనార్దన్ రెడ్డి, డైరెక్టర్లు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా..

- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి

నవ తెలంగాణ- వెల్దండ

వచ్చే శాసనసభ ఎన్నికలలో కల్వకుర్తి ఎమ్మెల్యేగా ఆదరిస్తే కల్వకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని పలుగుతండలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ 10 లక్షలతో నిర్మించిన నూతనసీసీ రోడ్లును , రూ రూ.5 లక్షల తొ చేపట్టనున్న అంతర్గత సీసీ రహదారి పనులకు గ్రామ సర్పంచ్ భక్యనాయక్ తొ కలిసి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రారంభించారు. సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ... కల్వకుర్తి నియోజకవర్గం రాజధానికి అతి దగ్గరలో ఉన్న కానీ అభివృద్ధిలో మాత్రం ఆమాడ దూరంగా ఉన్నామని ఆయన అన్నారు. మన ప్రాంత ప్రజలకు విద్య, వైద్యం , ఉపాధి అందని ద్రాక్ష లాగనే మిగిలిపోయిం దన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా నా ప్రజల గొంతుకనై నిలబడి అన్ని విధాల అభివృద్ధి సాధిస్తానని ఆయన తెలిపారు. ఒక ఫౌండేషన్ ద్వారానే ఇన్ని కార్యక్రమాలకు శ్రీకారం చుట్టానని అదే ఒక శాసన సభ్యునిగా అవకాశం ఇస్తే నూటికి నూరు శాతం అభివృద్ధిని చేసి చూపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఏ ఊరికి వెళ్ళినా ఏ తండా ను సందర్శించిన ప్రజలందరు చూపిస్తున్న అభిమానాన్ని జన్మ జన్మలో మరువనని స్పష్టం చేశారు. ప్రభుత్వ బడులను బలోపేతం దిశగా 100 పాఠశాలలను మాడల్ పాఠశాలలుగా తీర్చిదిద్దుతానని ఆయన పేర్కొన్నారు. మహిళ సోదరీమణులు ఆర్థికంగా ఎదగడానికి వచ్చే నెల మాడుగుల మండల కేంద్రంలో స్వయం ఉపాది కోసం శిక్షణ శిబి రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే అన్ని మండలాలలో ఏర్పా టు చేసే దిశగా ప్రయత్నిస్తున్నట్లు అయన వివరించారు. నియోజకవర్గ అభివృద్ధితోపాటు ప్రతి ఒక్కరు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలన్నదే నా ఆశయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుజ్జి, రమేష్ నాయక్, వార్డ్ సభ్యులు గోపాల్, వెంకటయ్య, దశరథ్, అంజ్య, గ్రామ పెద్దలు ధర్మ, నాయక్ భిక్కు, చంధ్య, గేమ్య, శంకర్, గోపాల్, శివ, బాలు,నాను,రమేష్, శంకర్, మోత్య, బుచ్చ స్వామి, కిషన్,పంతు, దీప్ల, జైపాల్, హార్యపత్న, శ్రీను, చంద్రు,రవి, రాజు, పాండు, భీమా, కిషన్, హనుమా, ఇతర పెద్ద మనుషులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీకే సాధ్యం

నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే హైదరాబాద్ యూత్ డెకరేషన్ ప్రకటిస్తుందని తెలంగాణ అమర వీరులకు సమితి ప్రస్థానం కలిగించి తెలంగాణ ప్రజలు కలలు కన్నా రాజ్యాన్ని స్థాపించడానికి కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోడిదల రాము అన్నారు. శనివారం మండల కేంద్రంలో నియోజకవర్గయూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోడిదల రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూహైదరాబాద్ ప్రియాంక గాంధీ గారి యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తెలంగాణ యువ శక్తిని మెలుకొల్పుతాం జరుగుతుందని యువత మేలుకో నీ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోరాజీవ్ గాంధీ యూత్ ఆన్ లైన్ క్విజ్ కాంపిటీషన్ జరుగుతుందని అవకాశాన్ని యువ కులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈరా జీవ్ గాంధీ గారి అన్ లైన్ క్విజ్ కాంపిటీషన్ లో పాల్గొనే యువతి, యుకులు 7661899899 కు మిస్డ్ కాల్ ఇవ్వాలని జూన్ 1 వరకు రిజిస్ట్రేషన్ చివరి తేదీ మన జిల్లా నాగర్ కర్నూల్ రిఫరల్ కోడ్ 1130. జూన్ 2 న క్విజ్ కాంపిటీషన్ లో పాల్గొని 40 బహుమతులు పొందాలని యూత్ కాంగ్రెస్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు కొడిదల రాము కోరారు. తెలంగాణ రాష్ట్రం కోసం తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా స్వరాష్ట్ర సాధనకోసం లాఠీ దెబ్బలు ను ఓర్చుకొని పోరాటాలు కేసుల పాలైన కనీసం వారిని కెసిఆర్ పట్టించుకున్న పాపాన పోలేదు గడిచిన తొమ్మిదిన్నర యేండ్ల కెసిఆర్ పాలనలో యువకులు ఉద్యోగాలు రాక ఉపాధి లేక తల్లి తండ్రులకు భారం అయి ఆత్మ హత్యలు చేసుకుంటున్న పరిస్థితి ఈ రాష్ట్ర లో ఉంది తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని యువకులు ఆశీర్వద రిస్తే తెలంగాణ ప్రజలకు, ఉద్యోగులకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కా ర్యక్రమంలో కొల్లాపూర్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి ఉదయ్ కు మార్ యాదవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తగిలి కృష్ణయ్య, యూత్ కాంగ్రెస్ కో-ఆర్డినేటర్ పడాల నాగబాబు, పగడాలఅర్జున్, గంట్రావుపల్లి శివ పాల్గొన్నారు.



మండుతున్న ఎండలు అప్రమత్తం అవసరం

• 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు • తల్లడిల్లిపోతున్న జనం • పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ అవసరం • ప్రాణాంతకం.. వడగాలులు

నవతెలంగాణ - తిమ్మాజీపేట

వేసవి కావడంతో ఎండలు మండుతున్నాయి. భానుడు తన ప్రతాపాన్ని చూపుతూ 40 డిగ్రీల ఉష్ణోగ్రతతో బెంబేలెత్తిస్తున్నాడు. దీంతో ప్రజలు జ్యూస్ సెంటర్లు, శీతలపా నీయాల వైపు పరుగులు పెడుతున్నారు. ఎండకు బయటకు వెళ్లాల్సివస్తే ప్రత్యామ్నాయంగా గొడుగులు, స్కార్పులు, కర్చీఫులను వాడాలని వైద్యులు సూచిస్తున్నారు.

సూర్యోదయం కాగానే ఎండ ప్రభావం కనిపిస్తుంది ఉదయం ఎనిమిది గంటల నుంచి భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు ఉష్ణోగ్రత 40 డిగ్రీలకు చేరడంతో జనం ఒక్కరి బిక్కిరి అవుతున్నారు వడదెబ్బకు గురైతే మెదడులో భావోద్వేగాలను నియంత్రించే హైపోతల మాస్ వ్యవస్థపై వేడి ప్రభావం పడి ఉష్ణ విడుదల ఉత్పత్తి విడుదల మధ్య సమతుల్యం లోపిస్తుంది ఫలితంగా, కండర, నాడి వ్యవస్థ పైన ప్రభావం చూపుతుంది. దీని నివారణకు సరైన జాగ్రత్తలు తప్పనిసరి.

వడదెబ్బ ప్రమాదకరం

వేసవిలో సంభవించే వ్యాధుల్లో వడదెబ్బ పతి ప్రమాదకరమైంది మెదడులో ఉష్ణోగ్రతను నియంత్రించే వ్యవస్థ పని చేయకపోవడం వల్ల ఇది వస్తుంది సాధారణంగా వ్యక్తి శరీరం ఉష్ణోగ్రత 98.4 డిగ్రీల ఫారెన్ హీట్ (105 డిగ్రీల నుంచి 107 డిగ్రీల ఫారెన్ హిట్ వరకు) వడదెబ్బ వస్తుంది.

లక్షణాలు ఇలా..

రోగికి మొదట తలనొప్పి, తల తిరగడంతో పాటు కంటి చూపు పైన ప్రభావం కనిపిస్తుంది. రక్త పీడనం మామూలు కంటే ఎక్కువగా ఉంటుంది. శరీరం నుంచి ఎక్కువగా చెమట కారుతుంది. ఈ సమయంలో వైద్యం అందకపోతే వ్యక్తి స్పృహ కోల్పోయి చనిపోయే ప్రమాదం ఉంది.

చికిత్సలు..

చల్లని ప్రదేశంలోకి చేర్చి శరీరం మీద దుస్తులను తొలగించాలి. శరీరాన్ని తడి బట్టలతో తుడిచి కప్పాలి. దీనివల్ల శరీర ఉష్ణోగ్రత అదుపులోకి వస్తుంది. శరీర ఉష్ణోగ్రత 101 నుంచి 102 డిగ్రీల ఫారిన్ హీట్ కు తగ్గివరకు ఇలా చేస్తూనే ఉండాలి. శరీరా ఉష్ణోగ్రత మామూలు స్థితికి రాగానే వైద్యుడిని సంప్రదించి చికిత్స చేయించాలి.

పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

ప్రత్యేక శిక్షణా తరగతులు, వేసవి శిబిరాలు, వేసవి సెలవుల నేపథ్యంలోనే వెలుస్తాయి. సెలవుల్లో పిల్లలు ఎక్కడికి వెళ్లకుండా ఓపట్టున వేసవి శిక్షణ తీసుకోవాలంటూ తల్లిదండ్రులు పట్టుబట్టి చేర్చుతుంటారు. డాన్స్, క్రీడలు తదితర వాటిపై పిల్లలు ఎక్కువగా మక్కువ కనబరుస్తున్నారు. ప్రతిరోజు 40 సెంటిగ్రేడ్లు దాటి ప్రతాపం చూపుతున్న భానుడి సెగలకు పిల్లలు నీడ పట్టున ఉన్నా. అస్వస్థకు గురవుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రత్యేక శిక్షణా తరగతులు, వేసవి శిబిరాలతో పిల్లలు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. పిల్లలు ఎండలను లెక్కచేయకుండా ఒక్కోసారి తల్లిదండ్రులు మాటలను బేఖాతారు చేసి మరీ ఆటలపై మక్కువ కనబరుస్తూ ఉంటారు. ఇదే సమయంలో వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలి.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ఎండలో బయటకు వెళ్లాల్సి వస్తే నీళ్ళు, గొడుగు తీసుకువెళ్లాలి. నీరసంగా ఉన్నవార, ముఖ్యంగా పిల్లలను ఎక్కువసేపు ఎండలోకి వెళ్ళనీయకూడదు. ఎండలోకి వెళ్లాల్సి వస్తే తరచుగా నీళ్లు బాగా తాగాలి. అవసరమైతే ఉప్పు, పంచదార, కలిపిన నీటిని మజ్జిగ తీసు కోవాలి. పండ్ల రసాలు, కొబ్బరి బొండాలు సేవించడం ఉపయోగకరం. వడదెబ్బ తగిలిన వ్యక్తిని వెంటనే వైద్యుడి వరకు తీసుకు వెళ్లి తగిన చికిత్స అందించాలి. అవసరమైతే గ్లూకోజ్, సెలైన్, ఫ్లూయిడ్స్ ఎక్కించాలి. ఎండాకాలంలో రెండు నుంచి ఆరేళ్ల లోపు వయసున్న పిల్లలు అరగంటకోసారి నీళ్లు త్రాగించాలి.

రెండు నుంచి నాలుగు ఏళ్లలోపు పిల్లలకు వేసవిలో సుమారు రోజుకు 12 నుంచి 14 గ్లాసులు నీరు తాగించాలి. గ్రామీణ ప్రాంతాల ప్రజలు గంజిలో ఉప్పు కలుపుకొని తాగడం మంచిది. వేసవిలో తెల్లని దుస్తులు, లైట్ కలర్ కాటన్ దుస్తులు ధరించడం మంచిది. అందరికంటే ముఖ్యంగా పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి. ఎండలో బయటకు వెళ్లాల్సి వస్తే తలకు రుమాలు, టోపీలు, చలువ అద్దాలు, మాస్క్ ధరించాలి. మెడపై సూర్యరశ్మి పడకుండా టవల్స్ చుట్టుకోవాలి. విధిగా వాటర్ బాటిల్ ఉంచుకోవాలి.

ఘనంగా ఫేర్ వెల్ డే వేడుకలు

కందనూలు: జిల్లా కేంద్రంలోని నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో జూనియర్ విద్యార్థులు సీనియర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. అదేవిధంగా ఈ వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా ఎక్సైజ్ సీఐఏడుకొండలు హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.. వీడ్కోలు సమావేశంలో విద్యార్థులకు భవిష్యత్తులో వారు తీసుకోవాల్సిన నిర్ణయాలపై అవగాహన కల్పించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. అనంతరం విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ప్రిన్సిపల్ కమర్ షాజహన్ సుల్తాన మాట్లాడుతూ.. జూనియర్ విద్యార్థులు సీనియర్లకు వీడ్కోలు పలకడం ఒక ఆనవాయితీ అని దానివల్ల కళాశాలలో సీనియర్ విద్యార్థులు ఎదుర్కొన్నటువంటి అన్ని పరిస్థితులను జూనియర్ విద్యార్థులకు తెలుసుకునేందుకు వారు ఏ విధంగా నడుచుకోవాలో తెలియజేసేందుకు అనువుగా ఉంటుందని తెలిపారు. డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదిగి కళాశాలకు మం చి పేరు తీసుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ షేక్‌ఖాజాబీ, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



జూన్ 2 నాటికి..
ప్రభుత్వ పాఠశాలల ఏకరూప దుస్తులు సిద్ధం

- డీఈవో గోవిందరాజులు

నవతెలంగాణ - కందనూలు

జూన్ 2వ తేదీ నాటికి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఏకరూప దుస్తులను సిద్ధం చేయాలని డీఈవో గోవిందరాజులు సూచించారు. శనివారం నాగర్ కర్నూ ల్ పట్టణంలో లోకల్ టైలర్ ఆధ్వర్యంలో కుడుతున్న యూనిఫాములను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల కొలతల తేడా లేకుండా యూనిఫామ్‌లను సిద్ధం చేయాలని ఆదేశించారు. 2023-24 విద్యా సంవత్సరానికిగాను విద్యార్థులకు నూతన యూనిఫాంలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. జిల్లాలోని టైలర్‌లందరూ జూన్ 2నాటికి యూనిఫాంలను సిద్ధంచేసి పాఠశాలలకు చేరవేయాలన్నారు. వచ్చే విద్యా సం వత్సరం ప్రారంభానికి ముందే అందించాలని ఉత్తర్వులు జారీ అయ్యాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలతో పాటు యూనిఫామ్స్‌ను పాఠశాలల పునప్రారంభం రోజునే విద్యార్థులకు అందజేసేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లావ్యాప్తంగా 72వేల 224 మంది విద్యార్థులకు రెండేసి యూనిఫామ్ జతలు అందించడానికి 1 లక్ష 44 వేల 928 యూనిఫామ్ జతలకుగాను ఇప్పటివరకు 50వేల యూనిఫామ్‌లు సిద్ధమయ్యాయని తెలిపారు. మిగి లిన యూనిఫామ్‌లు సిద్ధమయ్యేందుకు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆయా పాఠశా లల పరిధిలో ఇచ్చిన లోకల్ టైలర్ పాయింట్లను సందర్శించి ఏకరూప దుస్తులను ఈ నెల 30 నాటికి పూర్తయ్యేలా కృషి చేయాలని మండల విద్యాధికారులను ఆయ న ఆదేశించారు. పాఠశాలల పున: ప్రారంభం రోజునే ప్రభుత్వ పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థికి యూనిఫామ్ అందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆదేశించారు. ఆయనతోపాటు సెక్టోరియల్ అధికారి బరపటి వెంకటయ్య స్ట్రాంగ్ టీచర్ వెంక టేశ్వర్ల శెట్టి తదితరులు ఉన్నారు.



వీవోఏలకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలి

- సీపీఎం మండల కార్యదర్శి జి అశోక్



నవతెలంగాణ- కందనూలు

వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని సీపీఎం మండల కార్యదర్శి జి అశోక్ డిమాండ్ చేశారు. గాంధీ పార్క్‌లో సమ్మె నిర్వహిస్తున్న వీవోఏలకు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ. 26 ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీవోలకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పనిభారం తగ్గించాలని ప్రమాద బీమా రూ.10 లక్షలు ఇవ్వాలని ఆన్లైన్ పనులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సెర్ప్ ఉద్యోగులు చేస్తున్నంతపని గ్రామాల్లో వీవోఏలు చేస్తున్నారని కానీ కనీ స వేతనం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలతో ప్రభుత్వం ఇస్తున్న రూ. 3వేలు ఏ మాత్రం సరిపోవడం లేదన్నారు. వీవోఏల సమస్యలు వెంటనే పరిష్కరించాలని పరిష్కరిం చకపోతే ఈ సమ్మె నిరవధి కంగా కొనసాగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీ వోఏలు సుమతి, అశోక్, ధర్మయ్య, సుజాత, రామస్వామి, సువర్ణ, స్వప్న పాల్గొన్నారు.

అందుబాటులో జీలుగు విత్తనాలు

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో 25 క్వింటాళ్ల జీలుగు విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి రమేష్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. 30 కేజీల బ్యాగు విలువ 2408 రూపాయలు కాగా రైతులకు రైతులకు 843 రూపాయలకు అందించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. విత్తనాల కోసం వచ్చే రైతులు తమ వెంట ఆధార్‌కార్డు, పాసు పుస్తకంతో తీసుకువెళ్లవచ్చునని ఆయన అన్నారు.

తాడూరు: సబ్సిడీపై జీలగ విత్తనాలు 65శాతం సబ్సిడీపై విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు వ్య వసాయ అధికారి సాయిరమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలి పారు. కాగా 30కిలోల బ్యా గు సబ్సిడీతో రూ. 842లకు ఇవ్వనున్నట్లు ఆయ న తెలిపారు.

24న ఉచిత కంటి వైద్య శిబిరం

నవ తెలంగాణ- కందనూలు

జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో ఈ నెల 24 ఉదయం 9 గంటలకు ఉచితకంటి శిబిరం నిర్వహిస్తున్నట్లు అప్తా ల్మిక్ ఆఫీసర్ బి.శివారెడ్డి తెలిపారు. ఈ శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు చేసి అవస రమైన వారికి, క్యాటరాక్ట్ పొరగల వారినీ ప్రత్యేక అంబులెన్స్ ద్వారా లయన్ రాంరెడ్డి కంటి ఆస్పత్రి ఎనుగొండ, మహబూబ్నగర్‌కి పంపించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనునట్లు తెలిపారు. శిబిరానికి వచ్చే ముందు ఆధార్‌కార్డు, ఓటర్‌కార్డ్, లేదా రేషన్‌కార్డ్ జిరాక్స్ కాపీని వెంట తెచ్చుకోవాలని సూచించారు. వివరాలకు 9440454284, 8106333324 నంబ ర్లను సంప్రదించాలని కోరారు.

ఎగ్జామ్ పెట్టే ఆలోచనలను విరమించుకోవాలి

నవ తెలంగాణ -కందనూలు

రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఎగ్జామ్ పెట్టి అందులో అర్హత సాధించిన వాళ్లనే కొనసాగించి మిగతా వాళ్లను తీసేయాలన్నా ఆలోచనను విరమించుకో వాలని ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కళావతి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం సీఐటీయూ కార్యాలయం లో జిల్లా కమిటీ సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 16 సంవ త్సరాలుగా గ్రామీణ ప్రాంతాలలో పేదలకు అందుబాటులో ఉంటూ వారికి సేవలు చేస్తూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న ఆశవ ర్కర్లపై ఇటువంటి అనాలోచిత విధానాన్ని అమలు చేయడం దుర్మార్గమని అన్నారు. అధికారుల వేధింపులు ఆపాలని పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పర్వతా లు, కో-శాధికారి అశోక్, ఆశావర్కర్ల యూనియన్ నాయకురాలు జ్యోతి, విజయ, అలివేల తదితరులు పాల్గొన్నారు.

చెరువులో మునిగి చర్చి పాస్టర్ మృతి

నవతెలంగాణ- కల్వకుర్తి

మండల పరిధిలోని తర్నికల్ గ్రామ సమీపంలో ఉన్న ఎర్రగుంట చెరువులో మునిగి చర్చి పాస్టర్ బాలకోటయ్య (52) మృతి చెందిన సంఘటన శనివారం కలకలం రేపింది. స్థానిక ఎస్సై రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికిచెందిన ఇజ్రాయిల్, చిట్టిబాబు, గురువయ్యలకు బాప్టిజం ఇచ్చేందుకు చెరువులోకి వెళ్లగా వారు స్నానం చేస్తుండగా కాలు జారి చెరువులో ము నిగిపోయారు. ఈ విషయం గమనించిన బాలకోటయ్య వారిని రక్షించే సంద ర్భంలో అతను నీటిలో మునిగి చనిపోయినట్లు ఎస్సై తెలిపారు. ఈ సంఘ టనపై కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నామని పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి రూ. 5 వేలు ఆర్థిక సాయం

చెరువుల మునిగి చనిపోయిన బాలకోటయ్య కుటుంబానికి స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశా రు. ఆస్పత్రిలో బాలకోటయ్య మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను ప రామర్శించారు.ఆయనతోపాటుస్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు ఉన్నారు.



తాసిల్దార్‌కు సన్మానం



నర్వ మండల తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన రాజా గణేష్‌ను శనివారం బహుజన సమాజ్ పార్టీ మండల కమిటీ సభ్యులు మండల అధ్యక్షుడు పుత్రసేన ఆధ్వర్యంలో తా సిల్దార్ కార్యాలయంలో పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మక్తల్ నియోజకవర్గ అధ్యక్షుడు కందుకూరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. మండల ప్రజల సమ స్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చూడాలన్నారు. జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ బండారి చంద్రశేఖర్, మక్తల్ అసెంబ్లీ ఇన్‌చార్జి పాలెం వెంకటయ్య, జంగ శ్రీను, శేరురమేష్, నరేందర్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బహుమతుల ప్రధానం

గట్టు : గ్రామీణ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, మరింతగా ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో తలపెట్టిన సీఎం కప్-2023 క్రీడా పోటీలు మండల కేంద్రంలో ఈ నెల16న ఎంపీపీ విజయ్ కుమార్, జెడ్పీటీసీ బాసు శ్యామలతో కలిసి ప్రారంభించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. జిల్లా స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు ప్రశంస పత్రాలు, షీల్డ్‌లు అందజేశారు. కబడ్డీలో మొదటి ప్రైజ్ గట్టు టీం, సెకండ్ ప్రైజ్ ఆలూరు, వాలీబాల్ మొదటి ప్రైజ్ గొర్లఖాన్దొడ్డి, సెకండ్ ప్లేస్ తప్పెట్ల మోరుసు టీంలు గెలు పొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముందుగా ఈ క్రీడల్లో గెలుపొందిన ప్రతి ఒక్కరికీ అభి నందనలు తెలిపారు. ఇదే ఉత్సాహంతో జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి ఎంపికవ్వాలన్నారు. పేద విద్యార్థులు, యువతీ యువకుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకే ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చెన్న య్య, ఎంపీవో మహేష్, పీఈ టీలు నర్సింహులు, రాములమ్మ, క్రీడాకారులు పాల్గొన్నారు.



కూలీల బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా కో -కన్వీనర్ జి.వెంకట్రామ్ రెడ్డి



నవ తెలంగాణ -ఊట్కూర్

గత సంవత్సరం చేసిన పనులకు కూలి చెల్లించకపోవడం విచారకరమని సీఐటీయూ జిల్లాకు కన్వీనర్ జి వెంకట్‌రామ్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని అమీన్పూర్‌లో ఉపాధి పనులు చేస్తున్న కూలీలను సం దర్శించి వారితో మాట్లాడారు. కొత్త సంవత్స రం చేసిన పనులకు సుమారు వంద మందికి మూడు వారాల వేతనం చెల్లిం చలేదని కూలీలు తెలిపారన్నారు. అలాగే పనిముట్లు ఇవ్వకపోవడం పని ప్రదే శాల్లో టెంటు సౌకర్యం కల్పించకపోవడం తాగునీటి సదుపాయం లేకపోవడం అలాంటి వివిధ సమస్యలతో కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. ఈ సంవత్సరం పనులు ప్రారంభమై ఎనిమిది వారాలు గడిచిన కొంత మం దికి మాత్రం కూలీలు చెల్లించారన్నారు. వారికి చెల్లించిన డబ్బులు ఎన్ని రోజులకు సంబం ధించినవి ఎంత పనికి సంబంధించిన అనే వివరాలు కూలీలకు తెలియకపోవడంతో అయోమయంలో ఉన్నారన్నారు. పారదర్శకంగా పనులు, బిల్లులు చేయడం లేదన్నారు. 2005లో ఉపాధి హామీ పథకం చట్టం రూపు దాల్చిన తర్వాత కూలీలు స్థానికంగా తమకు ఉపాధి దొరుకుతుందని భావించిన కూలీలకు నిరాశ ఎదురవు తుందన్నారు. పని ప్రదేశా ల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు శంకర్, కూలీలు మహ దేవప్ప, లింగప్ప పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ -ధరూర్

మండలంలోని శుక్రవారం తెల్లవారు జామున ఆటోను ఢీకొట్టిన బొలెరో వాహనం ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. జములమ్మ 45, తల్లి, అర్జున్ (22), వైశాలి (18) ఒకే కుటుంబా నికి చెందిన ముగ్గురు వ్యక్తులు గద్వాల టౌన్ ఏడోవార్డు దౌదర్‌పల్లికి చెందిన వీరు ముగ్గురు ఒకటే కుటుంబ సభ్యులు, ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేశారు. ఎమ్మెల్యేతోపాటు ఎంపీపీ విజయ్, కౌన్సిలర్ దౌలు, బీఆర్ఎస్ నాయకులు అజయ్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రభుత్వాస్పత్రి ఆకస్మిక తనిఖీ



నవతలంగాణ -ధరూర్

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో ఉన్న మృతుల కుటుంబ సభ్యులను పరామ ర్శించడనికి వచ్చిన జెడ్పీ చైర్‌పర్సన్ సరితమ్మ అకస్మికంగా ఆసుపత్రిని సందర్శించారు. డాక్టర్ల, స్టాఫ్ రిజిస్టర్‌లను ఆమె పరిశీలించారు. అనంతరం వార్డులలో ఉన్న పేషెంట్‌లను కలిసి డాక్టర్లు, సిబ్బంది బాగా చుస్తూంద్ర లేదా అని పేషెంట్‌లను అడిగి తెలుసుకున్నారు. ఆయా రోగాలకు సంబంధించిన డాక్టర్లు సమయానికి వచ్చిన వైద్యం అందిస్తున్నరా అని పేషెంట్‌లను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు, సిబ్బంది సమయానికి ఆస్పత్రిలో విధులలో ఉండాలని, అనారోగ్యంతో బాధపడుతూ వచ్చిన బాధితులకు నాణ్యమైన వైద్యం అందించా లని సూపరిడెంట్ డాక్టర్ కిషోర్ కుమార్, సిబ్బందికి ఆమె సూచించారు.

నిత్యావసర సరుకుల అందజేత



వెల్దండ: మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ శ్యాంపూరి శ్రీను ఇటీవల గుండె పోటుతో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని శనివారం కొట్ర గ్రామ సేవా సమితి అధ్యక్షుడు రవీందర్ రావు, సేవ సమితి సభ్యులు పరామర్శించారు. అనంతరం 25 కేజీల సన్న బియ్యం, 9 రకాల నిత్యావసర సరుకుల అందజేశారు. సభ్యులు నాగ రాజు గౌడ్, బోగరాజు అర్జున్, రవీందర్, బాల చంద్రయ్య, కడారి వీరేందర్‌యాదవ్, తీర్పతయ్య, రామస్వామి, చెన్నయ్య చంటి, సుదీర్ తదితరులు ఉన్నారు.

నడిగడ్డ హక్కుల పోరాట సమితిలో చేరిక..

నవతెలంగాణ- ధరూరు

పట్టణంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాల యం లో శనివారం కేటీదొడ్డి మండలం సుల్తానాపురం గ్రామానికి చెందిన గ్రామ యూత్ సభ్యులు మండల సమన్వయ కర్త అంజి ఆధ్వర్యంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితిలో చేరారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితిలో చేరిన భీమేష్, రఘు, నరసింహులు, వీరేష్, గజేంద్ర, తిరుపతి, గోపాల్, రాము, అరవింద్, బాలు, వీరేంద్ర లను జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ సాదరంగా శాలువా తో సన్మానించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ.. రాబోయే రోజుల్లో బహుజన రాజాధికారానికై నూ తన నాయక త్వానికి బలోపేతం చేసేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని కోరారు.



లీగల్ సెల్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు



నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

మండల పరిధిలోని పేరపళ్ళ గ్రామంలో శనివారం కోర్టు అథారిటీ ద్వారా లీగల్ సర్వీస్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. న్యాయ విజ్ఞాన సదస్సులో వ్యవసాయ విత్తనాలు ఇలాంటివి వాడాలి ఏ రకమైన ఎరువులు వాడాలి పంట దిగుబడి ఎక్కువ రావడానికి ఎలాంటి పంటలు వేయాలి, సంవత్సరానికి ఒక రకమైన పంటను వేయకుండా పంట మార్పిడి చేసి రైతులు లాభాలు పొందవచ్చును. ఎవరైనా రిజిస్ట్రేషన్ చేసేటప్పుడు తెల్ల పేపర్‌పై రాసుకుంటే అది చెల్లదని, భూమి కొన్న వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ప్రతి రైతుకు ఆధార్ కార్డు తప్పక ఉండాలని, ఎల్ఐసి స్కీములు మరియు ఎలాంటి దానికైనా ఆధార్ కార్డు తప్పకుండా ఎవరైనా రైతు చనిపోతే వారికి వచ్చే బెనిఫిట్‌లు ఆధార్ కార్డు ఉంటేనే వస్తుందాన్నారు. గ్రామంలో ప్రతి రైతు పంట మార్పిడి చేసుకోవాలన్నారు. దాన్యం అమ్మిన తర్వాత వారి నుంచి రసీదు తప్పక తీసుకోవాలని, వీరికి న్యాయపరమైన లీగల్ సర్వీస్ వారికి సంబంధించిన ఏవైనా కేసులు వేలనుకుంటే సరైన ఆధార్లో ఉండాన్నారు. ఎవరైనా అప్పు తీసుకుంటే మూడు సంవత్సరాల వరకు చెల్లుతుందన్నారు. తర్వాత కోర్టుకు పోయిన చెల్లదని, రైతులు విత్తనం పురుగుమందు కొనుగోలుతోపాటు పంటల సాగు పంటనష్టం పొందడంలో ఏవైనా సమస్యలు ఉంటే వ్యవసాయ న్యాయ సేవ కేంద్రాన్ని సంప్రదించాలని సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని పేరపల్లలో అసం ఘటిత రంగంలోని కార్మికులకు చట్టపరమైన సేవలు పథకం పై అవగాహన నిర్వహించారు. పంట సాగు, నష్టపరిహారం పొందడం పురుగుమందు నకిలీ విత్తనాలతో నష్టపోయిన న్యాయ సేవకేంద్రం ద్వారా న్యాయం పొందవచ్చునని చెప్పారు. రైతులందరికీ ఉచితంగా న్యాయపరమైన సాయం అందిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, సర్పంచ్ శ్రీదేవిరవీందర్, అడ్వకేట్లు నందునామాజీ, కాళప్ప తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ అన్నారు. సోమవారం రోజు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. దామరగిద్ద మండల పరిధిలోని గడిముస్కన్ పల్లి గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశంలో కూలిలతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీని ఎత్తివేయాలని క్రమంగా బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ వస్తుందని అన్నారు. ఈసారి బడ్జెట్లో 25వేల కోట్ల నిధులు తగ్గించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకానికి రెండు లక్షల కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీలు పనిచేస్తున్న కూలీలకు నెలలు గడుస్తున్న డబ్బులు రావడం లేదని అన్నారు. కాబట్టి వారి డబ్బులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాలలో మెడికల్ కిట్లు లేక కూలీలు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. పని ప్రదేశాలలో వెంటనే టెంట్లు, మెడికల్ కిట్లు అందివ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు మహేష్ కుమార్ గౌడ్ ,ఫీల్డ్ అసిస్టెంట్ రషీద్, కూలీలు కుర్వ కిష్టప్ప, నరసప్ప, నరేష్, శంకరమ్మ, గోవిందమ్మ, అనంతమ్మ, మొగులమ్మ తదితరులు పాల్గొన్నారు.



వరిధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన



తెలంగాణ- మక్తల్

మండలంలోని మాద్వార్ కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ కోయ శ్రీ హర్ష రైతులు నాణ్యమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తెచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. అలాగే అవసరమైన గోనె సంచులు అందుబాటులో ఉంచాలని తగినన్ని లారీలు సమకూ ర్చి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించా రు. మండల పర్యటనలో భాగంగా ఆయన మండలంలోని లిమ్రా, తెలంగాణ, వాసని పవన్ రైస్ మిల్లులను తనిఖీ చేశారు. 2021-22 కు సంభందించిన బకాయిల పంపిణీ వేగవంతం చేయాలని రైస్ మిల్లుల యజమానులను ఆదేశించారు. గడువు లోగా పంపిణీ చేయని మిల్లులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే వరి ధాన్యం దిగుమతులు వేగం పెంచాలని రైస్ మిల్లర్లను కోరారు. రైస్ మిల్లర్లతో సమీక్ష బియ్యం పంపిణీపై సంబంధించిన అధికారులు మరియు రైస్ మిల్లర్లతో మధ్యాహ్నం 3 గంటలకు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. బకాయిపడ్డ రైస్ మిల్లర్ల గడువులోగా ప్రభుత్వానికి బియ్యం పంపిణీ చేయాలని అలా చేయని వారిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన వరి ధాన్యం దిగుమతి వేగం పెంచాలని, తమ కెపాసిటికి తగినంత ధాన్యం దించుకొవాలని రైస్ మిల్లర్లను కోరారు.

మనఊరు - మనబడి పనుల పరిశీలన



నవ తెలంగాణ- మక్తల్

మండలంలో శనివారం కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుడిగాలి పర్యటన నిర్వహించారు. మండలంలో మనఊరు- మనబడి పనులను పరిశీలించారు. మండలంలోని రుద్ర సముద్రం, భూత్పూర్, సత్యవర్, ముష్టిపల్లి గ్రామ పంచా యతీలను సందర్శించారు. మున్సిపాలిటీలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని పరి శీలించి పాఠశాలల పునఃప్రారంభం కంటే ముందు మౌళిక సదుపాయాలు కల్పన ఏర్పాట్లను పరిశీలించారు. వసతి గృహాలలో బెడ్స్, మంచాల ఏర్పాట్లు మరుగు దొడ్ల ఏర్పాట్లకోసం ప్రపోజల్ పంపాలన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీచేసి ఓపీ వార్డును పరిశీలించారు. ఈ కార్యక్రంలో హతిరం, శివప్రసాద్, కన్యాకుమారి, శ్రీనివాస్, తాసిల్దార్, శ్రీధర్ పాల్గొన్నారు.

నిందితుడి ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వండి

- ఎస్ఐ రమేష్

నవ తెలంగాణ -ఊట్కూర్

పోలీస్ స్టేషన్ పరిధిలో పలు దొంగతనాల్లో నిందితుడిగా ఉన్న చాపల భాస్కర్ అనే వ్యక్తి కోర్టుకు హాజరు కాకపోవడంతో జడ్జి నిందితుడి ఆచూకీ కోసం ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్సై ఎం రమేష్ తెలిపారు . ఊట్కూర్ మం డల కేంద్రంలోని సర్దార్ నగర్ ప్రాంతానికి చెందిన చాపల భాస్కర్‌పై నారా యణ పేట, మక్తల్, ఊట్కూరు పలు పోలీస్ స్టేషన్‌లలో దొంగతనం కేసులు నమోదయ్యాయి. గత కొంతకాలంగా కోర్టుకు హాజరు కాకపోవడంతో అడిషనల్ జేఎఫ్ సీఎం కోర్టు నారాయణపేట నుంచి 82 సీఆర్‌పీసీ ప్రొసీడింగ్స్‌ను జారీ చేశామన్నారు. ఎవరికైనా చాపల భాస్కర్ కనబడితే తమకు సమాచారం ఇవ్వాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ తెలిపారు.

ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం..

ఊరుకొండ: మండలంలోని నర్సంపల్లి గ్రామపంచాయతీలోని శ్రీ ఆంజ నేయ స్వామి దేవాలయం పునర్నిర్మాణం కోసం శనివారం మాదారం సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయ కులు ధ్యాప నిఖిల్ రెడ్డి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సంపల్లి గ్రామ పెద్దలు, ప్రజలు మాదారం సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ధ్యాప నిఖిల్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రాణాలకు ముప్పుగా మారిన అభివృద్ధి పనులు

- ఏళ్లు గడుస్తున్న అందని బిల్లులు
- ఆవేదన వ్యక్తం చేసిన సర్పంచులు

నవతెలంగాణ - తిమ్మాజిపేట

సకాలంలో పనులు పూర్తి చేయాలని అధికారులు ఒత్తిడి తేవడంతో ప్రైవేటు అప్పులు చేసి చేసిన అభివృద్ధి పనుల కారణంగా తమ ప్రాణాలకే ముప్పుగా మారిందని సర్పంచులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 16 శాఖలకు గాను 9 శాఖ లకు సంబంధించిన అధికారులు తమ నివేదికను చదివి వినిపించారు పల్లె ప్రకృతి వనాలలో సొంత డబ్బులతో బోర్లు వేశాం బిల్లులు ఎవరిస్తారు. మా పరిస్థితి ఏంటి క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశాం మంజూరు ఎంతో? ఏ మేరకు ఎవరు బిల్లులు ఇస్తారో తెలియదని ఏళ్లు గడుస్తు న్నా మమ్మల్ని పలకరించే నాథుడు కరువయ్యారని గుమ్మకొండ గోరిట సర్పంచులు సత్యం యాదవ్ మురళీధర్ రెడ్డిలు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. అవార్డుల కోసం ఆదర్శంగా గ్రామాలను తీర్చిదిద్దామని సంతృప్తి మిగిలిందే తప్ప సంతోషం లేదని పలు గ్రామాల ప్రజాప్రతినిధులు అన్నారు. మిషన్ భగీరథలో లీకేజీలు పట్టించుకోరు మరమ్మతులు చేయరు. గ్రామాలలో నీరు సక్రమంగా రావడంలేదని ఇంత నిర్లక్ష్యం ఎందుకని ఎంపిటిసి కిల్లె మల్లయ్య సంబంధిత అధికా రిని నిలదీశారు. విద్యుత్ కోతలు అంతరాయం లేకుండా తాగునీటి సమ స్యలు తప్పకుం డా చూడాలని ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని ఎంపీపీ రవీం ద్రనాథ్ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జడ్పిటిసి దయాకర్ రెడ్డి తాసిల్దార్ సరస్వతి ఎంపీడీవో కరుణశ్రీ, పలు శాఖల అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



సమన్వయం చేసుకొని పోటీలు నిర్వహించాలి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి

నవతెలంగాణ- ధరూర్



జిల్లా స్థాయిలో నిర్వహించే సీఎం కప్ 2023 క్రీడా పోటీలు టైం ప్రకారం పాల్గొని ఆటలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులకు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో అధికారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ.. సీఎంకప్ 2023 ఈ నెల 22 నుంచి 24 వరకు పోటీలు నిర్వహించడం జరగు తుందని, సీఎం కప్ 2023 క్రీడా పోటీలకు సం బంధించి పీఈటీలు, అధికారులు సమన్వయ చేసుకొని పోటీలు నిర్వహిం చాలని, అధికారులు క్రీడలకు సంబంధించి స్థలాలను ముందే చెక్ చేసుకోవాలని, ఏదైనా అవసరమైతే సమాచారం ఇవ్వాలని తెలిపారు. పీఈ టీలను ఇన్చార్జిలుగా, అధికారులను సూపర్వైజర్లుగా నియమించాన్నారు. మొదటి రోజు వాలీబాల్ కార్యక్రమాలతో ప్రారంభిస్తామని తెలిపారు. వాలీబాల్ ప్రారంభం ఇండోర్ స్టేడి యంలో ఏర్పాటు చేయించాలని, వేసవికాలం ఉన్న ందున ఉదయం 7 గంటలకు మొదలు పెట్టి మళ్లీ తిరిగి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించే విధంగా ప్లాన్ చేసుకోవాలన్నారు.

క్రీడలకు సంబంధించి ఆటలవారీగా ఎన్ని టీంలు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. ఈ క్రీడా పోటీల్లో ఎక్కువ మంది పాల్గొనే విధంగా చర్యలు తీసుకో వాలని, ఆటలు నిర్వ హించే స్థాలాలో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, గ్లూకోస్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి ద్వితీయ బహుమ తులకు సంబంధించి సర్టిఫికెట్లు, మేమోంటోలు సిద్ధంగా ఉంచాలని అధికారు లకు ఆదేశించారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు



నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

కోటకొండ గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటుచేసి ఈ ప్రాంత ప్రజల కోరికను నెరవేర్చాలని సీపీఐ ప్రజాపంతా పార్టీ జిల్లా కార్యదర్శి బి. రాము అన్నారు. కోటకొండ మండల సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారానికి 11వ రోజుకు చేరుకున్నాయి. శనివారం అభంగాపూర్ గ్రామానికి చెందిన ప్రజాపంతా పార్టీ నా యకులు దీక్షల్లో పాల్గొన్నారు. అన్ని అర్హతలు కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కోటకొండ గ్రామాన్ని ప్రకటించే వరకు దీక్షలు కొన సాగుతా యని తెలిపారు కార్యక్రమంలో మండల సాధన సమితి నాయకులు పాల్గొన్నారు.

ఓటర్ డోర్ నెంబర్ అప్డేట్ చేసుకోండి: కలెక్టర్

నవతెలంగాణ- నారాయణపేట టౌన్

జిల్లాలో మల్టిపుల్ ఉన్న ఇల్లు లేదా అపార్ట్మెంట్లు ఒకే ఇంటి నెంబర్ పై వేరు వేరు కుటుంబాలలో నివసిస్తున్న ఓటర్లు ఆయా డోర్ నెంబర్ అప్డేట్ల గుర్తింపు భద్రతలతో ఓటును నిర్ధారించుకోవాలని కలెక్టర్ ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మల్టీ ఫుల్ పోర్షన్స్ కలిగిన ఇండ్లు అపార్ట్మెంట్లలో ఒకే ఇంటి నెంబర్ పై వేరువేరు కుటుంబాలు ఓటర్లుగా నమోదు అయితే ప్రతి ప్లాట్ లేదా పోర్షన్లలో ఉంటున్న కుటుంబానికి ఒకే డోర్ నెంబర్ అప్డేట్ చేసుకోవాలని తెలిపారు. సమీపంలోని బూత్ స్థాయి అధికారి మండల అధికారులు మున్సిపల్ ఇతర అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఫారం 8 ఉపయోగించి సరైన అడ్రస్ డోర్ నెంబర్లను సరిచేసుకోవాలన్నారు.

పార్లమెంట్ ప్రవాస్ యోజన కార్యక్రమం



నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

పార్లమెంట్ ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు మహేందర్ నాథ్ పాండే జిల్లా కేంద్రానికి హాజరై మున్సిపల్ పరిధిలోని 14 వ వార్డులో గల కుమ్మరి వాడలో చేతి వృత్తుల వారితో ముఖాముఖిగా సంభాషించారు. ముద్ర లోన్ కింద తీసుకున్న పనిముట్లను మంత్రి పరిశీలించారు. అనంతరం అప్పక్‌పల్లి వద్ద కేంద్ర నిధులతో నిర్మిస్తున్న ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. 60శాతం కేంద్ర ప్రభుత్వం 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులతో నాణ్యమైన భవనం తొందరగా నిర్మించి ప్రజలకు అందుబా టులోకి తీసుకురావాలని సూచించారు. అనంతరం కోటకొండలో చేనేత కార్మికులతో మాట్లాడా రు. చేనేత కార్మికులకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని కార్మికులు కేంద్ర మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు నాగురావ్ నామాజీ, రతంగ్ పాండురెడ్డి, జలంధర్ రెడ్డి, పగడాకుల శ్రీనివాస్, పవన్‌కుమార్‌రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, సత్యయాదవ్, నందు నామాజీ, ప్రభాకర్ వర్ధన్, లక్ష్మీ శ్యాంసుందర్ గౌడ్, మదన్ మల్లయ్య రఘురామయ్యగౌడ్, ఏ రాము, కృష్ణ, వెంకటయ్య, నర్సింహులు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్షిప్‌కు ఎంపికైన విద్యార్థులు

నవతెలంగాణ -గట్టు

మండల పరిధిలోని ఇందువాసిలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ కామెంట్స్ స్కాలర్షిప్‌కు ముగ్గురు విద్యార్థులు ఎం వీరేష్, బి వీరేష్, నాయిని రజిత స్కాలర్షిప్‌కు ఎంపికయ్యారు. వీరికి సంవత్సరానికి రూ. 12000 చొప్పున నాలుగు సంవత్సరాలు వస్తున్నట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలియజేశారు. విద్యార్థి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

పిడుగుపాటుకు మృత్యువాత

వంగూరు: మండలంలోని రంగాపూర్ గ్రామానికి బండారి బక్కయ్య అనే రైతు పాడి ఆవు పిడుగుపాటుకు గురై మృతి చెందిన సంఘటన చోటు చేసుకున్నది. పాడి ఆవు రోజువారీగా పాలు పితుకొని జీవనం కొనసాగించే వారమని వారు అన్నారు. దాని ధర సుమారు రూ. 80 వేలు ఉంటుందని, ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందించాలని కోరారు.

కొనసాగుతున్న వీవోఏల నిరవధిక సమ్మె



పెద్దకొత్తపల్లి : వీవోఏలను సెల్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, నెలకు సవేతనం 26000 ఇవ్వాలని మండల కేంద్రంలో చేపట్టిన సామి శనివారం నాటికి 34 రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో వీవోఏల మండల అధ్యక్షులు గండు వెంకటయ్య గుంటి సాయి ప్రకాష్, జగన్, రమేశ్, రజిని, నజియా, సువర్ణ, ప్రవీణ్, రాజు, వివిధ గ్రామాల మహిళా సంఘ ఓబీలు తదితరులు పాల్గొన్నారు.

బోలెరో వాహనం ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ- ఉండవెల్లి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు నివాసి దొమ్మరి అన్నయ్య (37) కిరాయి ఆటో తోని జీవనంతో కుటుంబాన్ని గడిపేవాడు. శనివారం రాత్రి కర్నూల్ నుంచి 44వ జాతీయ రహదారి మీదుగా పుల్లూరు టోల్‌గేట్ వద్ద ప్యాసింజర్ ఎక్కించుకొని కర్నూలు వైపు వెళ్తుండగా హైదరాబాదు నుంచి కర్నూల్ వెళ్తున్న బొలెరో వాహనం అతివేగంగా వచ్చి ఆటోని ఢీకొనడంతో ఆటోలో ఉన్న డ్రైవరు దొమ్మరి కన్నయ్య అక్కడక్కడ మృతి చెందినట్లు ఎస్సై బాలరాజు తెలిపారు. ఆటోలో ఉన్న ప్యాసింజర్ సరస్వతికి గాయాలు కావడంతో అంబులెన్స్ సాయంతో కర్నూల్ ఆస్పత్రి తరలించి చికిత్సలు అందిస్తున్నారు. వాహనం డ్రైవరు, నంద్యాల నివాసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి అని తెలిపారు. మృత్యుడి భార్య కళ్యాణి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్సై వారి తెలిపారు.